నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | జనవరి 21, 2024 | www.navatelangana.com
1

రికార్డులను భద్రపరుస్తున్న డిప్యూటీ తహసీల్దార్

నవతెలంగాణ- హన్వాడ



మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఏ గ్రామ రికార్డు పరిశీలించిన చినిగిపోయిన రికార్డులు దర్శనమిస్తున్నాయి. మండలంలోని రైతుల భూముల వివరాలు ఆ రికార్డులలో నిక్షిప్తమై ఉన్నాయి. రికార్డులు చినిగిపోవడం వల్ల రైతుల భూములు నష్టపోవలసి వస్తుందని, ఎన్నో ఏళ్లుగా రికార్డులు చినిగిపోతే పట్టించుకోలేదు. డిప్యూటీ ల్దార్ ఖలీదు రికార్డులను కోసం ప్రత్యేక చొరవ తీసుకొని ప్రతి గ్రామ రికార్డును పునరుద్ధరిందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. భూ రికార్డులు సక్రమంగా ఉంటే రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని డిప్యూటీ తహసీల్దార్ తెలిపారు. అందుకు ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గండీడ్

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో నవ తెలంగాణ 2024 క్యాలెండర్ ను పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిర్భయంగా రాస్తూ,పత్రికా రంగంలో తనదైన ముద్ర వేసుకుందన్నారు. కార్యక్రమంలోజడ్పీటీసీ సభ్యుడు మాచారం శ్రీనివాస్ రెడ్డి,ఇన్చార్జ్ ఎంపీడీవో శంకర్ నాయక్,తహసీల్దార్ నాగలక్ష్మి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్ రెడ్డి,ఆర్ఐ



రఘు,నవతెలంగాణ పాత్రికేయులు, ఆంజనేయులు గౌడ్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటు నమోదు చేసుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు



నవతెలంగాణ - మిడ్జిల్

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని మహబూబ్నగర్ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. కేంద్రం ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 20 , 21 తేదీలలో స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం మండలంలోని వల్లభరావు పల్లి పోలింగ్ కేంద్రాలను ఆయన ఆకస్మికతనికి నిర్వహించారు.జనవరి 1 2024 వరకు 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ రెండు రోజులపాటు అన్ని పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓ లు అందుబాటులో ఉంటారు కాబట్టి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ నమోదులో తప్పులు లేకుండా నమోదు చేయాలని బిఎల్ఓ లకు సూచించారు. బిఎల్వోలు నమోదు చేసిన వందమంది ఓటర్ల జాబితాను పరిశీలించారు. కొత్త ఓటర్ల నమోదు వివరాలు, తీసివేతలు ,తదితర వివరాలు బిఎల్ఓ లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజు నాయక్, మండల అధికారులు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- జడ్చర్ల

జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవ తెలంగాణ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. దినపత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు వారధి పనిచేస్తాయని గత ప్రభుత్వం జర్నలిస్టులకు స్వేచ్ఛ లేకుండా చేశాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు స్వేచ్ఛను కల్పిస్తున్నాయన్నారు. నవతెలంగాణ దినపత్రిక ఆవిష్కరణలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు టీవీ గౌడ్, అశోక్ యాదవ్, మీనాజ్, అనంత కిషన్, ద్యావ అశోక్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, నవతెలంగాణ జడ్చర్ల మండల పత్రిక విలేఖరి ఖానాపూర్ శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

గుంటూరు కారం సినిమాలో విలన్ల పేర్లు మార్క్స్, లెనిన్ పేర్లను తొలగించాలి

- లేకుంటే థియేటర్లు దగ్గర ఆందోళనలు చేస్తాం: ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ - మహబూబ్ నగర్

ఇటీవల గుంటూరు కారం సినిమాలు విలన్గా చూపించిన మార్స్ లెనిన్ పేర్లను తొలగించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం ముందు సినిమా డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ గుంటూరు కారం సినిమాలో విలన్ల పాత్రలకు కమ్యూనిస్టు మహాయోధులైనటువంటి మార్క్స్ ,లెనిన్ పేర్లు పెట్టడం తీవ్ర అభ్యంతరకరమనీ జిల్లా కమిటీ అభిప్రాయ పడిందని తెలిపారు. గుంటూరు కారం సినిమా చిత్ర బృందం, డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాసు తక్షణమే క్షమాపణ చెప్పాలి. సినిమాలో విలన్ల పాత్రలకు సంబంధించి సమ సమాజం కావాలని ఆకలి, పేదరికం పోవాలని కోరుకున్న మార్క్స్,లెనిన్ పేర్లు పెట్టడం వారిని అవమానించడమే. సినిమాలో మహనీయులను అగౌరపరిచే విధంగా ఉన్న సన్నివేశాలను తక్షణమే తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ప్రస్తుతం ఉన్నటువంటి పెట్టుబడిదారీ విధానాల ఆలోచనలు కనుగుణంగా సినిమాలు తీయడం పలువురి డైరెక్టర్లకు ఆనవాయితీగా మారింది. వాస్తవాలను వక్రీకరించే విధంగా సినిమాలు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా నేడు వస్తున్న సినిమాలు చరిత్రను వక్రీకరణ చేసి తీసుకున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ కు నిజంగా సిద్ధ శుద్ధి ఉంటే ప్రపంచ మానవాళి,విప్లవాలకు దారులు చూపిన మార్క్స్ లెనిన్ల జీవితాల ఆధారంగా సమాజ గమనానికి ఉపయోగ పడే విధంగా సినిమాలు తీయగలరా అని ప్రశ్నించారు.? మార్క్స్, లెనిన్ రచించిన సిద్ధాంతం ఆధారంగా అనేక దేశాల్లో విముక్తి పోరాటాలు జరిగాయన్నారు. పేదరికం నుండి విముక్తి పోందారని అలాంటి మహెూన్నత వ్యక్తులు పేర్లను విలన్లుకు పెట్టడం సిగ్గుచేటు తివిక్రమ్ తక్షణమే వాటిని తొలగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.లేకపోతే థియేటర్లు ఎదుట ప్రత్యక్ష ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భరత్ నాయకులు నందు, రాము, సురేష్, రమేష్ ,శ్రీను, బాలకృష్ణ శ్రీనాధ్, తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత విత్తనాలు మందులు అమ్మితే చర్యలు తప్పవు

- సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

నిషేధిత విత్తనాలు క్రిమిసంహారక మందులు అమ్మితే చర్యలు కేసులు నమోదు చేయడం జరుగుతుందని నాగర్ కర్నూల్ సహాయ వ్యవసాయ సంచాలకులు రమేష్ బాబు హెచ్చరించారు. మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయ ఆవరణలోని ఇఫ్కో బజార్ ను శనివారం మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తో కలిసి అయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి కౌంటర్ ఇన్ చార్జీ శ్రీకాంత్ కు పలు సూచనలు సలహాలు చేస్తూ రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. రైతుకు ఎరువులు విత్తనాలు క్రిమిసంహారక మందులు అమ్మితే రసీదులు ఇవ్వాలన్నారు.

క్లోజ్.. ప్యూరిఫైడ్ నీటి కేంద్రం

- అడ్రస్ లేని స్వచ్ఛంద సంస్థ
- ప్రజల డిపాజిట్ డబ్బులు స్వాహా
- ప్లాంటు నిర్వహణ చాలా కష్టం
- నీటి శుద్ధీకరణ యంత్రాలు వృధా
- గ్రామపంచాయతీ చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ -బల్మూరు

మండల కేంద్రం బల్మూరులో 2019 సంవత్సరంలో బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్షల వ్యయంతో తాగునీటి శుద్ధికరణ పథకం ప్రారంభించారు. తక్కువ ధరకే తాగునీటి శుద్ధికరణ ద్వారా నీరు దొరుకుతుందని ఆశించిన గ్రామస్తులకు నిరాశే మిగిలింది. ప్లాంటు ఏర్పాటు చేసిన కొద్ది రజులకే మిషనరీలు పాడైనవని ప్లాంట్ కు మూత పడేశారు. తాగేనీటి కోసం ప్లాంట్ వద్దకు వచ్చి తీసుకుపోయేవారు ప్లాంటు ఎప్పుడు బాగుపడుతుందా ఎప్పుడు రిపేరు అవుతుందా తాగునీరు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తున్నారు. విధి లేని పరిస్థితుల్లో ప్రైవేటు ప్లాంట్ల వద్ద ఎక్కువ రేటు చెల్లించి తాగునీరు తీసుకుంటున్నామని విచారం వ్యక్తం చేశారు. సంబంధిత స్వచ్ఛంద సంస్థ వారు మాత్రం ఎక్కడున్నారో అడ్రస్ లేకుండా పోయారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్యూరిఫైడ్ వాటర్ కోసం స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటుచేసిన ప్లాంటును సక్రమంగా నిర్వహిం చాలని గ్రామస్తులు కోరుతున్నారు. స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేస్తున్న నీటి శుద్ధికరణ పథకం ఏర్పాటు సమ యంలో నీటి వినియోగదారుల వద్ద నిర్వాహకులు డిపా జిట్ పేరుతో డబ్బులు వసూలు చేశారని తెలిపారు. డిపా జిట్ రూపంలో వసూలు చేసి నీటి కార్డు ఇచ్చి నేటి సరఫరా మరిచారని డిపాజిట్ డబ్బులు ఏమయ్యాయి అని గ్రామ స్తులు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత నిర్వాహకులు మాత్రం మిషనరీ పాడైపోయాయని స్వచ్ఛంద సంస్థ వారు రావడం లేదని రిపేర్లు చేయడం లేదని అందుకే ప్లాంట్ మూత పడేసామని తెలుపుతున్నారు.నీటి శుద్ధికరణ యంత్రాలు లక్షల వ్యయంతో ఖర్చుచేసి తెచ్చినప్పటికీ ప్రస్తుతం చెడిపోయి నిరుపయోగంగా పడి ఉన్నాయని యంత్రాలు పాడవుతాయని సంబంధిత సంస్థ వారు స్పందించి యంత్రాలను బాగు చేయించాలని కోరుతున్నారు. గ్రామంలోని నీటి శుద్ధీకరణ యంత్రాలు పాడుగాకుండా చూసే బాధ్యత గ్రామపంచాయతీ వారైనా తీసుకోవాలని వాటికి మరమ్మతులు చేయించి గ్రామపంచాయతీ ద్వారా నిర్వహణ చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత బాలవికాస స్వచ్ఛంద సంస్థ వారు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



' మనం తాగే నీరు పరిశుభ్రమైనదిగా ఉండాలి.. ఎందుకంటే మన శరీరంలోకి త్వరగా వెళ్లి కలిసిపోయేది నీరు ఒక్కటే.. కాబట్టి నీరు స్వచ్ఛమైనదిగా ఉండాలని ప్యూరిఫైడ్ అయిన నీరు అయితే ఇంకా మంచిదని గ్రామ సభల్లో స్వచ్ఛంద సంస్థ ప్రచారం. తాగునీటి పట్ల ప్రజలను చైతన్య పరచడం మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి తాగునీటి పట్ల అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. అందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఆవశ్యకత పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తలు లేదా జరిగే పరిణామాలు అనారోగ్య పరిస్థితులు వివరించేందుకు వచ్చామని ఆ స్వచ్ఛంద సంస్థ చెప్పుకోవడం జరిగింది. ప్లాంటు నిర్మాణం జరిగిన తర్వాత తమకేమీ తెలియదన్నట్లు ఉండడం ఎంతవరకు సమంజసం. స్వచ్ఛంద సంస్థ తన పేరు పలుకుబడి గుర్తింపు కోసమే ప్రయత్నించిందని.. నిజంగా సేవ చేసే ఉద్దేశం లేదని మండల కేంద్రంలోని బాల వికాస నీటి శుద్ధీకరణ సంస్థ పట్ల ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్న' కథనం నవ తెలంగాణలో..

బీజేపీ ప్రభుత్వ కార్మిక దుష్ట విధానాలు ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

కేంద్రంలోని ప్రభుత్వం కార్మిక దుష్ట విధానాలు ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.శనివారం అడ్డాకుల మండల కేంద్రంలో కార్మికులతో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ గౌడ్ లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసం హరించుకోవాలన్నారు. కనీస వేతనాలు 26000 అమలు పరచాలని, సకల కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ ,బోనస్, గ్రాట్యూటీ ,పెన్షన్ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బలోపేతం చేయాలని కృషి చేయాలని వారు తెలిపారు. గత పది సం!! రా ల బీజేపీ అనుసరించిన దుర్మార్గకర విధానాల వల్ల లౌకిక తత్వం ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం మంట కలిసిందని బిజెపి మోడీ మత్తత్వ కార్పొరేట్ విధానాల వల్ల దేశంలో అనైక్యత అనారోగ్యకార విధానాలు ఏర్పడ్డాయని విభజించు పాలించు అనే పద్ధతిలో బిజెపి ప్రభుత్వ వ్యవహార శైలి ఉందని వారు అన్నారు. రోజుకు 150 వేతనంగా నిర్ణయించడం దుర్మార్గమన్నారు ఎంపీల ఎమ్మెల్యేల జీతాలు లక్షల్లో పెంచుకున్న పాలకవర్గాలు కార్మిక వర్గ జీతాలు పెంచడంలో చిత్తశుద్ధి లేదని గ్రామపంచాయతీ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు బకాయి ఉన్నాయని అన్నారు. స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కరించలేదని ప్రభుత్వ పాఠశాలలో వంట నిర్వాహణ కార్మికుల వేతనాలు గత 6 నెలలుగా ఇవ్వలేదని కార్మిక హక్కులను కాలరాస్తూ నూతన లేబర్ కోట్లు తెచ్చి ఉన్న హక్కులను అరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. ఈ విధానాల వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో సకల కార్మికులు పాల్గొనాలని జనవరి 26వ తారీకు పెద్ద ఎత్తున ఎద్దుల పనులు ఆటోలు బైక్ ర్యాలీతో నిరసన తెలపాలన్నారు. 28 నుండి సమ్మె నోటీసులు ఇవ్వాలని ఫిబ్రవరి మొదటి వారంలో కార్మికుల కుటుంబాలను కలిసి వేలాది సంతకాల సేకరణ చేపట్టాలని, ఫిబ్రవరి 16న పెద్ద ఎత్తున కార్మిక వర్గాన్ని సమీకరించి నిరసనసభలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో రవి సాగర్, నాగన్న ,కురుమయ్య శాంసన్ ,సుందర్ రాజ్, యూసుఫ్, లక్ష్మమ్మ సువర్ణ ఏసమ్మ అరుణ లక్ష్మమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు .

ఏఎస్ఐ వనజారెడ్డికి అభినందనలు



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఈనెల 7వ తేదీన ఖమ్మంలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో ప్రతిభచాటి పతకాలు సాధించిన ఏఎస్ఐ వనజారెడ్డిని శనివారం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అభినందించారు. ఈ పోటీల్లో వనజారెడ్డి ట్రిపుల్ జంప్, లాంగ్ జంప్, 100మీటర్ల పరుగులో బంగారు పతకాలు సాధించారు. జిల్లా ఎస్పీ అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని కోరారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం...



నవతెలంగాణ- రాజపూర్

రాజాపూర్ మండలంలోని కుత్నేపల్లి పంచాయతీలోని చాకలి రాములమ్మ(80),అగ్రహారం పొట్లపల్లి గ్రామానికి చెందిన చాకలి వెంకటయ్య(75),ముదిరెడ్డిపల్లి గ్రామంలో చెన్నవెల్లి పెద్ద బాలయ్య(57) అనారోగ్యంతో మరణించారు.మృతికి బీఆర్ఎస్ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపం తెలిపారు. అనంతరం .అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సేవ్య నాయక్, ఉప సర్పంచ్ కాశన్న, సేల్ మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, లక్ష్మణ్, జంగయ్య, నార్య, వెంకటయ్య, సుధాకర్, సర్పంచ్ పెంటయ్య, ఎంపిటీసి శేఖర్ గౌడ్, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ నర్సింలు, వార్డ్ మెంబర్ రాములు, వార్డ్ మెంబర్ రాజు,భరత్ రెడ్డి, శ్రీరాములు, సత్యనారాయణ, శ్రీను, ఆంజనేయులు, సురేందర్, యాదగిరి, చంద్రమౌళి, యాదగిరి, యాదయ్య, కల్లేపల్లి గ్రామ అధ్యక్షుడు శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో మళ్లీ దొంగలు..

నవతెలంగాణ వెల్దండ

వెల్దండ మండలంలో మళ్ళీ దొంగలు పడ్డ సంఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వెల్దండ మండల పరిధిలోని పలుగు తండాలో తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగలు మరోసారి తమ విశ్వరూపం ప్రదర్శించారు. తండాకు చెందిన నేనావత్ కొసెల్లి ఇంట్లో 3 తులాల బంగారం వస్తువులు, నేనావత్ హెమ్లు ఇంట్లో రూ.30 వేల నగదు , రామవత్ రాజు ఇంట్లో రూ . 10 వేల నగదు దొంగిలించడంతోపాటు నేనావత్ చందు , ఈశ్లవత్ పాండు, ముడవత్ వినోద్ ఇండ్లలో తాళాలు ధ్వంసం చేసి చోరీకి ప్రయత్నించారు. వీరిలో ముడావత్ వినోద్ చరకొండ మండలంలో బంధువు ఇంటికి మిగతావారు హైదరాబాదులో నివాసం ఉంటూ జీవనం సాగించేవారు. తలాలు వేసిన ఇండ్లలో చోరీ జరిగినట్లు ఇంటి పక్క వాళ్ళు గమనించి పోలీసులకు సమాచారం అందజేసినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో సిసి కెమెరాలు పనిచేయకపోవడం దొంగల ఆచూకీ లభ్యం కాలేదు. సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి డిఎస్పీ ప్రార్థ సారథి, సోమ నరసయ్య, సై ఎస్ఐ శ్రీనివాస్ సంఘటన స్థలాలు పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీం ను రప్పించి పోలీసులు ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై శ్రీనివాస్ పేర్కొన్నారు.

మహబూబ్ నగర్ ఎడ్యుకేషన్ హాబుగా ఎదగాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణ రాష్ట్రం లో మహబూబ్ నగర్ ఎడ్యుకేషన్ హబ్ గా ఎదగాలని కోరుకుంటున్నా అని మహ బూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టిఆర్ డిగ్రీ కళాశాలలో జరిగిన డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ ఇండియా జాతీయ సెమినార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు కళాశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెమినార్ హాల్ ను పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.విజయ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్స రాలుగా తెలంగాణ రాష్ట్రం విద్య వైద్యం లో వెనుక బాటు తనానికి గత ప్రభుత్వ పాలనే కారణం అని ఆయన మండిపడ్డారు. టాటా గ్రూప్ టిసియస్ వారి సేవలను గత పది సంవత్స రాలుగా వినియోగించుకోకుండా తెలంగాణ విద్యావ్యవస్థ కు దూరం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ రేవంత్ రెడ్డి గారు, దావోస్‌లో టిసిఎస్‌తో విద్య వ్యవస్థ అభివృద్ధి కి ఒప్పందం చేసారని ఆయన గుర్తు చేశారు. ఈ రోజు ఈ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసుకున్న సెమినార్ హాల్ ఎన్నో సెమినార్ లను నిర్వహించు కునేందుకు వేదిక కావాలని ఆయన ఆకాంక్షించారు. 20 సంవత్సరాలుగా ఎన్నో వేల మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన విద్యాలయం అభ్యున్నతికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం లోనే నెంబర్ వన్ కళాశాల గా ఎన్ టి ఆర్ డిగ్రీ కళాశాల కు గుర్తింపు వచ్చేవిధంగా అందరూ కలిసి కృషి చేద్దాం అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్, ఎన్టిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం. విజయ్ కుమార్, సెమినార్ కన్వీనర్ టి.రాజేశ్వరి, ప్రొఫెసర్ ఐ.శేఖర్, బి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.చిన్నమ్మ, యంవియస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ కె.పద్మావతి, శ్రీనివాస్, నాగేంద్ర స్వామీ, చెరుకుపల్లి రాజేశ్వర్ రెడ్డి, సిజె బెనహర్, బోల యాదయ్య, పొనగంటి ప్రభాకర్, రిసోర్స్ పర్సన్స్ , కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్య కే నా మొదటి ప్రాధాన్యత : ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



విద్యనే నా మొదటి ప్రాధాన్యత అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పైన శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డియిఓ రవీందర్‌తో కలిసి పాఠశాల ల స్థితిగతులపైన రివ్యూ చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం లో మొత్తం 47 ఉన్నత పాఠశాలు ఉన్నాయని డిఇఓ రవీందర్ గారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పదవతరగతి చదువుతున్న వారికి అన్ని సబ్జెక్టులకు సంబంధించి డిజిటల్ కంటెంట్ ఉన్న ఫ్రీ బుక్స్ ను విద్యా యాత్ర పేరుతో విద్యార్థులకు అందించడం జరుగుతుంది అని, ఆ సందర్భంలో వారి తల్లిదండ్రులను కూడా ఆ కార్యక్రమంలో భాగస్వామ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డీఈఓ రవీందర్ గారిని ఆదేశించారు. విద్యార్థులకు పరీక్షలను ఫైనల్ పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆయన ఉపాధ్యాయులకు ఆదేశించారు. పాఠశాల లో ఉండే స్థితిగతులపై సమగ్ర సమాచారం తీసుకొని ఈ ఉగాది నాటికి లివిద్యా మిత్రలి అనే పత్రిక ను ప్రతి నెల ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రతి పాఠశాలలో ప్రత్యేక గదిలో లైబ్రరీ ఏర్పాటు చేయాలని తప్పకుండా రెండు ఆంగ్ల దినపత్రికలు రెండు తెలుగు దినపత్రిక లు విద్యార్థులకు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ నియోజకవర్గం లోని ఎంఇఓ లు జిహెచ్ఎంలు పాల్గొన్నారు

వైన్ షాపుల తనిఖీలు



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో శనివారం సర్కిల్ ఎక్సైజ్ ఎస్సై మహేష్ గౌడ్ సిబ్బందితో పట్టణంలోని వైన్ షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ ,మంజునాథ ,బాలాజీ వైన్ షాపులను తనిఖీ నిర్వ హించారు. శ్రీ లక్ష్మీ వైన్ షాపులో ఓకె కౌంటర్ ఏర్పాటు చేసి మద్యం విక్ర యాలు చేపట్టవలసి ఉండగా, నిర్వాకులు రెండు కౌంటర్లు ఏర్పాటు చేసి బెల్టు షాపులకు ఒక కౌంటర్ ,ఏర్పాటు చేసి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారని అదేవిధంగా ఒక రూమ్ పర్మిట్ తీసుకొని మూడు రూం లు ఏర్పాటు చేసి మద్యం విక్రయాలు చేపడుతున్నట్లు తెలిసింది,కావున తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిబంధనలకు అనుకూలంగా నిర్వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆత్మకురు ఎక్సైజ్ ఎస్సై తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఎంసి ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

వీపనగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఎంసి ఎన్నికలకు షెడ్యూల్ విడు దల చేసిందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు 20 , 1, 2024 మధ్యా హ్నం 2 ,00 గంటలకు జాబితా ప్రకటన 22 , 1, 2024 ఉదయం 10 గంటల నుండి 23, 1, 2024 , 4 .00 గంటల వరకు అభ్యంతరాల స్వీక రణ 24, 1, 2024, 11 గంటల వరకు తుది జాబితా విడుదల 29, 1, 2024 వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 .00 గంటల వరకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే రోజు 1. 30 గంటల తర్వాత వైస్ చైర్మన్ సభ్యుల ఎన్నిక ఉంటుందన్నారు. అనం తరం 2.00గంటలకు ఎస్ఎంసి కొత్త కమిటీచైర్మన్ వైస్ చైర్మన్ సభ్యులతో మొదటి సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. కావున పాఠశాలలోని విద్యార్థుల తల్లి దండ్రులు సంరక్షకులు ఈ కార్యక్రమానికి హాజరై పాఠశాల యాజమాన్య కమిటీని ఎన్నుకోగలరని కోరారు.

అజ్జకోలు రేషన్ బియ్యం పరుల పాలు

- వేసేటోల్లే కొంటూ అమ్ముతున్నారని ఆరోపణలు...
- చర్యలు చేపట్టని అధికారులపై తీవ్ర విమర్శలు...
- అక్రమ వ్యాపారుల ఇష్టారాజ్యాన్ని నిలువరించాలి...

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామంలో ప్రతి నెలా చౌకదార దుకాణానికి వచ్చే ఉచిత బియ్యం పరుల పాలవుతున్నయని గ్రామస్తులు కొందరు ఆరోపణలు చేస్తున్నారు.రేషన్ షాపుకు వచ్చె బియ్యంను ప్రజలకిస్తున్న అక్కడి డీలరే కిలోకి కొన్ని రూపాయల చొప్పున ఇచ్చి కొంటున్నట్లు తరువాత బయటి దళారులకు ఎక్కువ రూపాయలకు అమ్ముకుంటున్నట్లు వివరిస్తున్నారు.ఇదిలా ఉండగా గ్రామంలో కొందరు అక్రమంగా బియ్యాన్ని తరలించే వ్యక్తులు సైతం అక్కడి డీలరుతో మాటను తీసుకొని బియ్యం సంచులను ఎత్తుకెళ్తున్నారంటున్నారు.అంతా అక్రమమే నడుస్తున్న అజ్జకోలు డీలర్ షాపుపై అధికారులు కన్నెత్తి అయినా చూడకపోవడం పట్ల పలువురు విమర్శలు గుప్పిస్తూ మండిపడుతున్నారు. అక్రమార్కులు జరిపే బియ్యం దందాపై అదికారులు కన్నేసి ప్రతి నెలా రేషన్ షాపులను తనిఖీ చేసి ప్రజా పంపిణీలో అవకతవకతలు ఉండకుండా చూడాలని గ్రామంలోని కొందరు వ్యక్తులు కోరుతున్నారు.

ఉత్తమ ఫలితాలు తెచ్చేందుకు శ్రద్ధ చూపించాలి

- సర్పంచ్ శివ శంకర్, హెచ్ఎం ఆంజనేయులు

నవతెలంగాణ - మదనాపురం

పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు తెచ్చేందుకు విద్యార్థులు చదువులపై శ్రద్ధ చూపాలని సర్పంచ్ శివశంకర్ అన్నారు. మదనాపురం మండలం దుప్పల్లి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు విద్యార్థుల తల్లదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శివశంకర్ మాట్లాడారు. మండలంలో దుప్పల్లి పాఠశాలలకు మంచి పేరుందన్నారు.పరీక్షలు దగ్గర పడుతున్నా నేపథ్యంలో విద్యార్థులు చదువే మార్గాన్ని ఎంచుకొని ఉత్తమ పలితాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.పిల్లల చదువుల పట్ల తల్లీతండ్రులు పెట్టుకున్న ఆశను విద్యార్థులు నెరవేర్చాలని వెల్లడించారు. పాఠశాల ఉపాద్యాయ సిబ్బంది మాత్రమే కాకుండా ఇండ్ల దగ్గర తల్లితండ్రులు కూడా పిల్లల చదువులపై ప్రత్యేక శ్రద్ధను కేటాయించాలని సూచించారు.అనంతరం హెచ్ఎం ఆంజనేయులు పలు అంశాలపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శ్రీరాముని అక్షంతలు పంపిణీ

నవతెలంగాణ- ఆత్మకురు

ఆత్మకూరు మండల పరిధిలోని కతే పల్లి గ్రామంలో శనివారం శ్రీరాముని అక్షింతలను గ్రామంలోని దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళ వాయిద్యాలతో గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, కురువ భాషా, హెచ్ రాములు ,పి మధు రెడ్డి, గ్రామ పెద్దలు ,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య ఎన్నికలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ మదనాపురం

మదనాపురం మండలం తిర్మలాయపల్లె గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 29వ తేదీ సోమవారం రోజున యాజమాన్య కమిటీ ఎన్నికలను నిర్వహి స్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు పావనం చంద్రశేఖర్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడారు. ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి వరకు 107 మంది విద్యార్థులు పాఠశాలలో చదువుకు ంటున్నట్లు సూచించారు.చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు ప్రతి తరగతి నుండి ముగ్గురు ముగ్గురు సభ్యులు,ఎక్స్ అఫిషియో,కో ఆప్టెడ్ సభ్యుల కోసం ఎన్నికలు ఉంటాయన్నారు.2024 సంవత్సరంకు గాను చేపట్టే యాజమాన్య ఎన్నికలకు పాఠశాల, గ్రామ పంచాయితీ ఆవరణలో నోటిఫికేషన్ ఓటరు జాబితాను సిద్ధం చేసి అతికించామన్నారు.అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మన్య నాయక్, కిరణ్ కుమార్,మమతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితాను సరిచూసుకోవాలి..

ఊరుకొండ : ఊరుకొండ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఓటర్ జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా సరిచేసుకోవాలని మహబూబ్ నగర్ అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు మండల రెవెన్యూ అధికారులకు, బిఎల్వోలకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. శనివారం ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోనీ ఓటర్ జాబితాను మహబూబ్ నగర్ అడిషనల్ మోహన్ రావు ఆకస్మికంగా పరిశీలించారు. ఓటర్ జాబి తాలో అవకతవకలు లేకుండా సరిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చెన్న కిష్టన్న, ఆర్ ఐ సతీష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీరామ్, బూత్‌లెవెల్ ఆఫీసర్ బక్క మల్లయ్య, గ్రామ పెద్దలు కుడుముల శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దార జంగయ్య, మాజీ సర్పంచ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జంగయ్య, నీరటి ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కొప్పుల ప్రశాంత్, కొప్పుల మహేష్, దార బంగారయ్య, కొండం విష్ణు, దార శ్రీకాంత్, జంగయ్య, ఆశా వర్కర్ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఘన సన్మానం

నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శనివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో కలిశారు. అలాగే రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును అయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావులకు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామీణ స్థాయిలో కష్టపడి పనిచేసిన ప్రతి నాయకులకు, కార్యకర్తలను ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో భాగ స్వామ్యులను చేసేలా చర్యలు తీసుకోవాలనీ కోరినట్లు తెలిపారు. అదేవిధంగా గత 35 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాయకులను గుర్తించి ప్రభుత్వ నామి నేటెడ్ పదవులలో అవకాశం కల్పించేలా కృషి చేయాలని అయన మంత్రులను కోరినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు శేఖర్,పుల్లయ్యహమీద్,గోపాల్ నాయక్,వెంకటయ్య, జగన్, వెంకటేశ్వర్ రెడ్డి,చంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలోని జీడీ్.హెచ్.ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణంలో శనివారం రామానుజయన్ జయంతి సందర్భంగా మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుంచి 8 ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు, అని మండల నోడల్ ఆఫీసర్, శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా .ప్రథమ విజేతగా మల్లేశ్వరి కేజీబీవీ వీపనగండ్ల, ద్వితీయ స్థానంలో కె , భరణి జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ వీపనగండ్ల, తృతీయ స్థానంలో బి, మౌనిక కేజీబీవీ వీపనగండ్ల, అదేవిధంగా ఇంగ్లీష్ మీడియం లో ప్రథమ విజేతగా బి ,చరణ్ తేజ జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ వీపనగండ్ల, ద్వితీయ స్థానంలో వినోద్ కుమార్ జడ్.పి.హెచ్.ఎస్ కల్వరాళ్ల, తృతీయస్థానంలో బి శివ జడ్పిహెచ్ఎస్ బాయ్స్ వీపనగండ్ల స్థాయిలో పోటీ పరీక్షల్లో విజేతలుగా గెలిచిన విద్యార్థుల కు జిల్లాస్థాయిలో 22వ తేదీన పరీక్ష ఉంటుందన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణయ్య ,శేఖర్ నాయుడు, మహేష్, కేశవులు, గోపాల్ ,జ్యోతి ,సిఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు

మిషన్ భగీరథ తాగు నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవ తెలంగాణ- వనపర్తి

గ్రామాల్లో ప్రతి ఇంటికి అవసరమైన మేరకు మిషన్ భగీరథ తాగు నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం సాయంత్రం ఐ.డి.ఓ.సి. ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి మిషన్ భగీరథ, ఉపాధి హామీ పనుల పై మండల అభివృద్ధి అధికారులు, మిషన్ భగీరథ ఎ . ఈ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పర్యటించి మిషన్ భగీరథ నీటి సరఫరా కు ఎక్కడ సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఇంటికి అవసరమైన తాగునీటిని సరఫరా చేసి సమస్య లేకుండా చూసుకోవాలని మిషన్ భగీరథ ఎ.ఈలను ఆదేశించారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలకు స్థలం గుర్తించి నివేదిక ఇవ్వాలని తెలిపారు. 2024-25 కు హరిత హరం ప్రణాళిక సిద్ధం చేయాలని, నర్సరీల ఏర్పాటుకు నాణ్యమైన మట్టిని సేకరించడం, నాణ్యమైన విత్తనాలు వేసి స్థానికంగా నే మంచి మొక్కలు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లను ఆదేశించారు. లేబర్ దినాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని మండలాల్లో గ్రంథాల యాలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీల నుండి లైబ్రరీ సేస్ వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డి ఆర్.డి. ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ నర్సింహులు, మిషన్ భగీరథ ఎస్. ఈ. హెచ్. జగన్మోహన్ రావు, ఎంపీడీవో లు, మిషన్ భగీరథ ఎ.ఈలు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలోని పనుల్ని త్వరతగతిన పూర్తి చేయాలి

పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో మంజూరు అయి పెండింగ్ లేదా ప్రోగ్రెస్ లో ఉన్న పనుల్ని త్వరతగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ లో పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో జరుగుతున్న పనులపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 'మన ఊరు మన బడి'లో భాగంగా పెండింగ్ లో ఉన్న పనుల్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతులకు సంబంధించి 13 పనులు మంజూరు కాగా 11 పూర్తయ్యాయని అధికారులు కలెక్టర్ కు చెప్పగా మిగిలిన పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ 15 వ ఆర్థిక సంఘం కింద 62సబ్ సెంటర్లు మంజూరయ్యాయయని.. వాటికి సంబంధించి భూ సేకరణలో సమస్యలుంటే పరిష్కారం దిశగా ఎమ్మార్వో లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ఎంఎన్ఆర్జీఎస్ కింద మంజూరైన 100 గ్రామ పంచాయతి భవనాలు, ఎస్టీఎస్డీఎఫ్ కింద మంజూరైన 21 గ్రామ పంచాయతి భవనాలు తొందరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. అదేవిధంగా నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ పనుల్ని కూడా త్వరగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఎస్డీఎఫ్ గ్రాంటు కింద ఇంకా ప్రారంభం కాని పనుల్ని ఇపుడే గ్రౌండ్ చేయవద్దని సూచించారు. కాగా, సమావేశానికి హాజరు కాని ఇద్దరు ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ ఏఈలకు షోకాస్ నోటీసులు జారి చేసారు. ఈ సమావేశంలో పంచాయతి రాజ్ ఈఈ మల్లయ్య, డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.



ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - వనపర్తి

శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్న ఓటరు నమోదు ప్రత్యేక క్యాంపెయిన్ లను విజయవంతం చేసేందుకు బి.ఎల్. ఓ లు, సూపర్వైజర్లు, రెవెన్యూ సిబ్బంది కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. శనివారం నిర్వహించిన ప్రత్యేక క్యాంపెయిన్ సందర్భంగా గోపాలపేట, రేవల్లి మండలాల పరిధిలోని పలు పోలింగ్ స్టేషన్లను కలెక్టర్ సందర్శించారు. తాడిపర్తిలోని 250, 251, 252 పోలింగ్ కేంద్రాలు, గోపాల్ పేట గ్రామంలోని 262-267 పోలింగ్ కేంద్రాలు, రేవల్లి మండల పరిధిలోని 277, 278 పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాల పరిధిలో కొత్తగా ఎన్రోల్ చేసుకున్న ఓటర్ల ఫారంలను, జాబితాలను పరిశీలించారు. అదేవిధంగా చనిపోయిన ఓటర్ల తొలగింపు వివరాలను, డబల్ ఓట్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి ఏమైనా లోపాలు ఉంటే సత్వరమే పూర్తి చేయాలనీ ఆదేశించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫోటోల పరంగా, భౌగోలిక పరంగా ఉన్న ఎర్రర్స్ తొలగించి ఆన్లైన్ లో తక్షణమే అప్డేట్ చేయాలని అధికారులకు సూచించారు. కేశంపేట గ్రామంలోని ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో బోర్డు పరీక్షల గురించి సూచనలు చేసారు. కేశంపేట ప్రాథమికోన్నత పాఠశాలలో వంటశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోపాలపేట తహసీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాదయ్య, బీఎల్వో శివకుమార్, రేవల్లి తహసీల్దార్ లక్ష్మి పాల్గొన్నారు.

తెలంగాణ గొంతు కోసిన కాంగ్రెస్

-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- వనపర్తి

రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాల కేటాయింపులో కాంగ్రెస్ మోసపూరిత చేష్టలతో తెలంగాణ గొంతు కోసిందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని తెలంగాణ భవన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పాలమూరు, నల్లగొండ, ఖమ్మం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. తొమ్మిదిన్నరేళ్ళ పాటు తెలంగాణకు రక్షణ కవచంగా కేసీఆర్ పాలన కొనసాగిందని చెప్పారు. ఎన్ని వత్తిళ్లు ఎదురైనా రాష్ట్ర ప్రయోజనాల కోసమే నిలబడ్డామన్నారు. సీలేరు, ఏడు మండలాలు ఆంధ్రాలో కలపడం మీద ఆ రోజు కాంగ్రెస్ నోరు మెదపలేదన్నారు. ఒక జాతీయ పార్టీగా కాంగ్రెస్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. నీటి వాటాలో తెలంగాణ నష్టపోయినందుకే ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం మొదలుయిందన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో నదుల్లో నీటి వాటా కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ మాట్లాడలేదన్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి వాటా తేలే దాకా ఏ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఒప్పుకోమని కేసీఆర్ ప్రభుత్వం తేల్చి చెప్పిందన్నారు. దాని మీద స్టేటస్ కో కొనసాగిస్తూ వస్తున్న దన్నారు. ఇటీవల ఈ నెల జనవరి 17 నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ సమావేశానికి హాజరైన తెలంగాణ ప్రభుత్వ ప్రతి నిధులు అక్కడి మినిట్స్ చూసి అభ్యంతరం చెప్పకుండా అంగీకరించి వచ్చారని ఆరోపించారు. కేఆర్ఎంబీ పరిధిలోకి సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు వస్తాయన్న నిర్ణయానికి అంగీకరించి వచ్చారన్నారు. 15 ఔట్ లెట్లు అప్పనంగా అప్పజెప్పి వచ్చారన్నారు. మీ అనుమతి లేకుండా అక్కడ మినిట్స్ రాసినట్లయితే వెంటనే ఆ విషయం స్పష్టం చేయాలన్నారు. ఇప్పుడు కేఆర్ఎంబీ అనుమతి లేనిది ఆ డ్యాంల మీదికి అడుగు పెట్టే పరిస్థితి ఉండదన్నారు. తెలంగాణకు సాగునీళ్ల, తాగునీళ్ల ప్రశ్నార్థకం చేసి వచ్చారన్నారు. బయటకు వచ్చాక కుంటిసాకులు చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల మూలంగా పాలమూరు రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల, సాగర్, శ్రీశైలంతో పాటు కొత్త ప్రాజెక్టులకు గండి పడుతు ందన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమ్మి ఓట్లేసిన పాల మూరు, నల్లగొండ, ఖమ్మం ప్రజల గొంతుకోశారన్నారు. ఆంధ్రా ప్రయోజనాల కోసం కేంద్రం చేస్తున్న ప్రయత్నాలకు తెలంగాణ ప్రభుత్వం వంత పాడుతున్నదన్నారు. థర్మల్ విద్యుత్ మీదనే ఆధారపడే దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తున్నదన్నారు. తక్కువ ధరకు వచ్చే కరంటు స్థానంలో ఎక్కువ ధరకు వచ్చే కరంటు వైపు మొగ్గు చూపారన్నారు.ఇది వ్యక్తుల పంచాయితి కాదని, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించి నదన్నారు. మీ తప్పు లేకుంటే వెంటనే కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసు కెళ్లాల న్నారు. కేఆర్ఎంబీ పేరుతో ఆంధ్రాకు లాభం చేకూరుస్తున్నారని, చంద్రబాబు అయినా, జగన్ అయినా దానికి అదే ఆశిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో తన శిష్యుడు రాజ్యం ఏలుతున్నాడని చంద్రబాబు సంతోష పడుతున్నాడని మాజీ మంత్రి చెప్పారు. చంద్రబాబు శిష్యుడు విదేశాల్లో తిరుగుతూ కేసీఆర్ని బొందపెడతానని అంటున్నాడని చెప్పారు. బొంద పెడతాను అన్న వాళ్ల అందరూ బొందలో కలిసిపోయారని చెప్పారు. గోదావరి బేసిన్ లో రైతులకు సాగునీళ్ల ఇవ్వకుండా కాళేశ్వరం మీద దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గోదావరి, కృష్ణా నదుల మీద ప్రాజెక్టుల విషయంలో మిగిలిపోయిన పనులు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులకు అదనంగా ఏం చేయగలరో చేసి చూయించాలన్నారు. కర్ణాటకలో అప్పర్ భద్రాకు జాతీయహోదా ఇచ్చిన కేంద్రం తెలంగాణలోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వం అని చెప్తే చేతులు ముడుచుకుని ఎందుకు వచ్చారన్నారు. మేనిఫెస్టోలో జాతీయహోదా తెస్తామని చెప్పిన కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదని ప్రశ్నించారు. తెలంగాణకు కావలి కుక్కలం అని చెప్పే మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక్కటే స్థానానికి జరగాల్సిన ఎన్నికలు రెండు సార్లు చేసి రెండుస్థానాలు తెచ్చుకుని కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్న విషయం స్పష్టం చేశారని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ కేంద్రంతో సన్నిహితంగా లేకుండా నష్టం చేశారన్న రేవంత్ రెడ్డి, ఈ విషయంలో తెలంగాణ ప్రయోజనాలు కాపాడాలన్నారు. వెంటనే ఈ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్, మాజీ కార్పోరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి
- జనవరి 20 నుండి 24వ తేదీ వరకు ఆందోళనలు



వనపర్తి : సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐ టియు, తెలంగాణ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కార్మిక కర్షక మైత్రి జిల్లా సదస్సు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాలిరెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. జనవరి 20 నుండి 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా కరపత్రాల ద్వారా విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని, జనవరి 26వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్, వాహనాల ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడలుగా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు, యాజమాన్యాలకు ఉప యోగపడుతుందన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కోరు కుంటున్నారని అన్నారు. బడ్జెట్లో వ్యవ సాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు.నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బందు నుజయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, కార్పొరేట్లని తరిమికొట్టాలని ,దేశాన్ని రక్షించాలనే నినాదంతో చేపట్టే ఈ ఆందోళనలో అన్ని కార్మిక, రైతు, వ్యవ సాయ కూలీ, మహిళా, విద్యార్థి లోకమంతా కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఎం రాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బాల్ రెడ్డి, పరమేశ్వర ఆచారి, వ్యవసాయ కార్మిక సంఘం ఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, అమరచింత మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, సిఐటియు జిల్లా నాయకులు బుచ్చమ్మ, మదన్, నిక్సన్, రాముడు, డి కురుమన్న, నందిమల్ల రాములు, ఘటన, రైతు సంఘం నాయకులు వెంకటేష్, ఈశ్వర్, వెంకట్ స్వామి, భాస్కర్, ఖాజా హుస్సేన్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఓటర్ నమోదు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని ఆయా గ్రామాలలో శనివారం నిర్వహించిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో అధికారులు 18 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ జెకె మోహన్ తెలిపారు. మండలంలోని 26 గ్రామపంచాయతీలలో గాను 38 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఆయా పోలింగ్ కేంద్రాలలో రెవెన్యూ అధికారులు బూతు లేవల్ ఆఫీసర్లు 18 ఏళ్ల నిండిన యువతి యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. మండలం లోని 38 పోలింగ్ కేంద్రాలలో కేవలం 18 దరఖాస్తులు రావడంపై తహసీల్దార్ స్పందిస్తూ ఓటు హక్కు నమోదుపై యువతీ యువకులు ఆన్‌లైన్‌లో నే అప్లై చేసుకుని ఉంటారని అందుకే తక్కువగా దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. నేడు ఆదివారం కూడా ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే18 ఏళ్ల నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవలని వారు తెలిపారు.

కేజీ వీల్స్‌తో బీటీ రోడ్డు డ్యామేజ్



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రం నుండి మర్రిపల్లి గ్రామానికి వెళ్లే మూడు కిలోమీటర్ల రోడ్డు గతంలో పూర్తిగా ధ్వంసమై రాకపోకలకు అంతరాయం ఏర్పడి కనీసం ఆటోలు కూడా తిరగలేని పరిస్థితి ఏర్పడింది. అయితే ఎన్నికల ముందు కొత్త రోడ్డుకు మోక్షం ఏర్పడింది. ఉప్పునుంతల-మర్రిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు మళ్లీ కొత్తగా బీటీ రోడ్డు వేశారని సంతోషాన్ని వ్యక్తపరి చారు. కానీ కేజీ వీల్స్ ట్రాక్టర్ల వల్ల కొత్త రోడ్డు కూడా మళ్లీ తొందరలోనే ధ్వంసమయ్యే అవకాశా న్ని గుర్తు చేస్తున్నాయని కొందరు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీ వీల్స్ బీటీ రోడ్లపై తిరుగోద్దని అధికారులు ఆంక్షలు విధించారు. అయినా అవేమీ పట్టనట్టు బీటీ రోడ్లపైన కేజీ వీల్స్‌తో దర్జాగా తిరుగుతున్నారు కొందరు. దాంతో రోడ్లు డ్యామేజ్ అవుతున్నాయి. దయచేసి సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అలాంటి వారిని గుర్తించి కఠినమైన చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. రైతులు కూడా కొత్తగా రోడ్డు మరమ్మతులు చేపట్టినప్పుడు పైప్ లైన్లు రోడ్డుకు అవతల ఇవతల నీళ్లు వాడుకునే రైతులు అప్పుడే పైప్ లైన్లు వేసుకోకుండా రోడ్డు మొత్తం వేసినాక రోడ్డు ధ్వంసం చేసి పైప్ లైన్లు వేసుకుంటున్నారు. దాంతో రోడ్లపైన పెద్ద పెద్ద గోతులు ఏర్పడి వాహనాలకు, ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అది అలా ఉండగా మళ్లీ కేజీ వీల్స్ వల్ల రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి అధికారులు చర్యలు చేపట్టి రోడ్లపైకి కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లు రాకుండా, గ్రామస్తులకు రైతులకు టాం టాం ద్వారా అవగాహన కల్పించి బీటీ రోడ్డు కోతకు గురికాకుండా చూడాలని వేడుకుంటున్నారు.

మానవత్వం చాటుకున్న కుడికిల్ల ఆటో డ్రైవర్లు



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం కుడికిల్ల నుండి కొల్లాపూర్ వెళ్లే మార్గమధ్యలో చుక్కాయిపల్లి పరిధిలోని మూలమలుపు దగ్గర కంపచెట్లను ఆటో డ్రైవర్లు తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ నుంచి కుడికిల్ల వెళ్లే మార్గమధ్యలో చుక్కాయిపల్లి గ్రామంలో మూలమలుపుల్లో కంపచెట్లు ఎక్కువ ఉండడం వలన నిత్యం ఎన్నో యాక్సిడెంట్లు జరుగుతూ ప్రజలు చనిపోవడం వలన వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని గమనించిన కుడికిల్ల ఆటో డ్రైవర్లు అయినా మేమే స్వయంగా కంపచెట్లను తొలగించామన్నారు. కార్యక్రమంలో కుడికిల్ల ఆటో డ్రైవర్లు మల్లేష్, రామ్‌లక్ష్మణ్, హరికృష్ణ, స్వామి, తలారి మల్లేష్, దర్గా స్వామి, పెంటయ్య, బాలకృష్ణ, మధు, శీను పాల్గొన్నారు.

22న జంతు సంరక్షణపై వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ-కందనూలు

జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, కేజీబీవీ మరియు మోడల్ స్కూల్లో చదువుతున్న 8వ, 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ఈనెల 22న వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యాసరచన అంశము : 'కాలుష్య నివారణ చర్యలు ప్రకృతికి, జంతువులకు ఏ విధంగా సహకరిస్తాయో' వివరించడం. ప్రతి పాఠశాల నుండి ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి యొక్క వ్యాసరచనకు సంబంధించిన పేపర్లను జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో 22వ తేదీ సాయంత్రం 5గంటల లోపు జిల్లా సైన్స్ అధికారికి అందజేయాలని డీఈఓ ఒక ప్రకటనలో కోరారు.

ఉమామహేశ్వరుని దర్శించుకున్న ఎంపీ



నవతెలంగాణ-అచ్చంపేట

శ్రీశైలం ఉత్తర ద్వారంగా పేరుగాంచిన మండల పరిధిలోని ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. నిత్యం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ చైర్మన్ కందూరు సుధాకర్ మౌలిక వసతులు కల్పిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు ఉమామహేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయ పాలకమండలి సభ్యులు ఆయనకు స్వాగతం పలుకుతూ ప్రత్యేక పూజలు, కుంకుమార్చన అభిషేకం చేశారు. అనంతరం ఈవో శ్రీనివాసరావు శాలువాతో సన్మానించారు. ఎంపీ రాములు మాట్లాడుతూ ఉమామహేశ్వరుని దర్శన భాగ్యం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఉమామహేశ్వర క్షేత్రం భక్తి పారవశంతో వెలసిల్లుతుందని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసిన దేవాదాయ పాలకమండలి సభ్యులను అభినందించారు.

బడి పిల్లలు.. పని మనుషులు



నవతెలంగాణ-ఉప్పునుంతల

బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాలు చేపడుతుంది పిల్లలు పనిలో కాదు. పాఠశాలలో ఉండాలని ప్రజా ప్రతినిధులు, అధికారులు పదేపదే ఉపన్యాసం ఇస్తుంటారు. మరి ప్రభుత్వ బడలో ఏం జరుగుతుంది. ఉపాధ్యాయులు పిల్లలను పని మనుషుల్లాగా మార్చేస్తున్న సంఘటన ఉప్పునుంతల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ బడి పిల్లలు పని మనుషులుగా మారి పాఠశాల యూనిఫామ్ ఒంటిపైన ఉండగానే పాఠశాల బయట ఉన్న ఇసుక నెత్తిన బరువు గంప ఎత్తి పాఠశాలలోకి తీసుకెళ్తూ పని మనుషుల్లాగా మారి శనివారం మధ్యాహ్నం మూడు గంటలకు గంపలు మోస్తూ కనిపించటం చర్చనీయాంశంగా మారింది.

మంత్రిని కలిసిన మండల అధ్యక్షుడు



ఉప్పునుంతల : తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు, ఉమ్మడి పాలమూరు జిల్లా ఇంఛార్జి డాక్టర్ దామోదర్ రాజనర్సింహ అచ్చంపేట నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణతో కలిసి శనివారం ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

మినీ స్టేడియం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

వెన్నచర్ల గ్రామంలో నిర్మిస్తున్న మినీ స్టేడియం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని వెన్నచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మినీ స్టేడియం నిర్మాణపు పన్నులను ఎంపీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ స్టేడియం నిర్మించడం వల్ల యువతకు, విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అందుకోసం స్టేడియం నిర్మాణంలో నాణ్యత లోపం ఉండకూ డదు అని అంతేకాకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట డి.రాధ, బాలస్వామి, ఎంపీటీసీ డి.రవి కుమార్, మాజీ ఉప సర్పంచ్ జి. పర్వతాలు, మాజీ ఎంపీటీసీ వెంకటస్వామి గౌడ్, ప్రముఖ గాయకుడు గదారి చంద్రశేఖర్, ముష్టిపల్లి శ్రీను, మల్లేష్, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు, యువకులు పాల్గొన్నారు.

ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి

- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ-కందనూలు

వెనకబడిన నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యా, వైద్యంతో పాటు, ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, ఉమ్మడి మహబూబ్‌నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి నాగర్‌కర్నూల్ జిల్లా ఐడీఓసీ ప్రజావాణి హాల్లో ఆయా ప్రభుత్వ శాఖల పని తీరు, సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లా వెనుకబడిన జిల్లా కాబట్టి ఇక్కడ విద్యా, వైద్య రంగాలతో పాటు ఇరిగేషన్, పరిశ్రమలు, ఉపాధి రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమీక్ష సందర్భంగా ఆయా శాఖల పరంగా జిల్లాలో ఉన్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలపై చెప్పాల్సిందిగా అధికారులకు సూచించారు. మొదటగా ప్రజాపాలన అభయహస్తం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అభయహస్తం పథకంలో 20మండలాల్లోని 461 గ్రామపంచాయతీ, మున్సిపాలిటీల వార్డుల నుంచి 3,41,258 ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అన్ని దరఖస్తులను సజావుగా ఆన్‌లైన్ చేసే ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం ఇరిగేషన్‌పై సమీక్షించారు. ఇరిగేషన్ శాఖ అధికారి వివరిస్తూ మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4.51లక్షల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా నిధుల కొరత, భూసేకరణ సమస్యల కారణంగా కేవలం 2.38 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందిస్తున్నట్లు మంత్రి దృష్టికి తెచ్చారు. పూర్తిస్థాయిలో సాగునీరు అందించకపోవడానికి గల కారణాలను ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వడానికి మరో 387 కోట్ల నిధులు అవసరం ఉందని, అందులో 350 కోట్లు భూసేకరణను చెల్లించాల్సి ఉందన్నారు. తక్షణం 38కోట్ల నిధులు విడుదల చేస్తే పనులు నడుస్తాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి తక్షణం 38 కోట్ల నిధులు మంజూరు రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల విడుదలకు కృషి చేస్తానన్నారు. అచ్చంపేట శాసన సభ్యులు డా.వంశీకృష్ణ స్పందిస్తూ గిరిజనులు ఎక్కువగా ఉండే అచ్చంపేట, తరచుగా రోడ్డు ప్రమాదాలు సైతం జరుగుచున్నందున అచ్చంపేట ప్రాంతంలో ఒక



ట్రామా యూనిట్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఏరియా ఆస్పత్రికి తగిన సిబ్బంది, నిధులు మంజూరు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు విద్యార్థులకు సరఫరా అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని అరికట్టడానికి వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్‌ను సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కూచకుళ్ల రాజేష్ రెడ్డి, కసిరెడ్డి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ శాంత కుమారి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్, లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలి : ఇన్‌ఛార్జీ మంత్రి

వైద్య కళాశాలకు సంబంధించి వచ్చే అకాడమిక్ సంవత్సరంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో మౌలిక వసతులు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, ఉమ్మడి మహబూబ్ నగర్ ఇంఛార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలోని వైద్య కళాశాల, మెడికల్ కళాశాలలను రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లాలోని శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వైద్య కళాశాల నిర్మాణంలో ఉన్న భవనాన్ని పరిశీలించారు. ఎప్పటిలోగా భవనం పూర్తి అవుతుంది ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న మౌలిక వసతులు, వచ్చే విద్యా సంవత్సరానికి అవసరమైన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా ఏర్పడిన నాగర్ కర్నూల్ వైద్య కళాశాలలో వచ్చే అకాడమిక్ సంవత్సరంలో మరికొంత మంది వైద్య విద్యార్థులు కొత్తగా చేరనున్నందున విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సకాలంలో అవసరమైన మేరకు తరగతి గదులు, హాస్టల్ , ఇతర మౌలిక వసతులు ఏర్పాటు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో అన్ని సాంకేతిక మిషనరీలు ఉన్నాయని కానీ ఐ.సి .యు. లో సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయి వైద్యం అందటం లేదని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి



త్వరలో చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

రాష్ట్ర ఆబ్కారీ, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక శాసన సభ్యులు కే. శేఖర్ రెడ్డి, అచ్చంపేట శాసన సభ్యులు డా.వంశీ కృష్ణ, కల్వకుర్తి శాసన సభ్యులు కసిరేడ్డి నారాయణ రెడ్డి ఇతర, జిల్లా పరిషత్ చైర్మన్ శాంత కుమారి, కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

వంద పడకల ఆస్పత్రిలో అన్ని వసతులు కల్పిస్తాం

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- అచ్చంపేటలో నర్సింగ్ కాలేజీకి కృషి
- భూ కబ్జాదారులపై చర్యలు తప్పవు

నవతెలంగాణ-అచ్చంపేట

నల్లమల్ల ప్రాంతం వెనుకబడిన అచ్చంపేట నియోజకవర్గంలో వైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, 100 పడకల ఆస్పత్రికి వైద్య పరికరాలతో పాటు వైద్య సిబ్బందిని కనిపిస్తామని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం పట్టణంలో వంద పడకల ఆస్పత్రి సందర్శించారు. వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలు చెంచు గిరిజనులు అధికంగా నివాసం ఉంటున్నారు వారికి సరైన సమయంలో వైద్యం అందించడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రసవ సమయంలో వైద్యవందక ప్రాణాలు అర్పించిన సంఘటన చూసి చలించిపోయారన గుర్తు చేశారు. 100 పరకాల ఆస్పత్రి కట్టడమే తప్ప ఇక్కడ ఎలాంటి వసతులు కల్పించ లేదన్నారు. ఆసుపత్రిలో అన్ని వ్యాధులకు ఆపరేషన్‌కు సరిపడా పరికరాలను డాక్టర్లను త్వరలోనే ఏర్పాటు చేస్తామని సూచించారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇక్కడ మారుమూల ప్రాంతం కాబట్టి హైవే రోడ్డు దగ్గర ఉండడం కారణంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతుంటాయని ఎమర్జెన్సీ సెంటర్ ఏర్పాటు చేయాలని, బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అచ్చంపేటలో నర్సింగ్ కాలేజీ కావాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ కోరగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నల్లమల ప్రాంతంలో నర్సింగ్ కాలేజీ



ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూములు అసైన్ భూములు ఎవరైనా ఎంతటి వారైనా కబ్జాదారులు ఉంటే చర్యలు తీసుకుంటామని కబ్జాదారులను హెచ్చరించారు. ప్రభుత్వ భూములు కాపాడుకోవడం మా లక్ష్యం అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతం మారుమూల ప్రాంతంగా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేస్తే నిరుద్యోగులకు, స్థానికులకు ఉపాధి లభిస్తుందన్నారు. స్పందించిన మంత్రి పరిశ్రమలు ఏర్పాటు దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాజీవ్ నగర్ కాలనీలో బస్తీ దవఖానకు శంకుస్థాపన చేసి ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్యం అందించే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ సుధాకర్ లాల్, డిప్యూటీ వైద్యాధికారి డాక్టర్ తారాసింగ్, ఆస్పత్రి సూపర్ డెంటెడ్ డాక్టర్ ప్రభుత్వ వైద్య సిబ్బంది ఉన్నారు.

ఓడించాలని ప్రయత్నించిన వారే ముందు వరుసలో..!

- అన్ని గమనిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి
- సన్మానించి ఆయన దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు



నవతెలంగాణ-కల్వకుర్తి

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డిని ఓడించాలని ప్రయత్నించిన పలువురు నాయకులు, వ్యాపారులు ఇప్పుడు ముందు వరుసలో ఉంటున్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించి ఆయన దృష్టిలో పడేందుకు కొంతమంది నాయకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఎన్నికల సమయంలో కష్టపడ్డ వారు ఎవరు... నన్ను ఓడించడానికి.. ప్రయత్నించిన వారు ఎవరు అనే అంశంపై ఎమ్మెల్యే అన్ని గమనిస్తూ ముందుకు సాగుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన పలువురు కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలు, సీనియర్ నాయకులు కసిరెడ్డి నారాయణరెడ్డి దృష్టిలో పడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన వ్యాపారులు ఇటీవల ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఒకరి వెంట ఒకరు ఎగబడి కసిరెడ్డిని సన్మానం చేశారు. అయితే పట్టణానికి చెందిన దాదాపు 80% వ్యాపారులు బిజెపి, బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా పనిచేసినట్లు ప్రచారం ఉంది. కసిరెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే ప్లేటు పీరాయించి ఆయన దృష్టిలో పడేందుకు ప్రయత్నించడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు మద్దతుగా పనిచేసిన కొంతమంది వ్యాపారులు నాయకులు అత్యుత్సాహం ప్రదర్శించారని విమర్శలు ఉన్నాయి.

రాత్రి వేళలో ఇసుక డంపులు

నవతెలంగాణ-ఉప్పునుంతల

మండలం పరిధిలో దుందుబి నది పరివాహక ప్రాంతాల నుండి ఇసుక అక్రమంగా ఇసుక తరలించవద్దని స్టాక్ బండ్లు కూడా నడపవద్దు అని స్థానిక ఎమ్మెల్యే ఆదేశించారు. అనికొన్ని రోజుల క్రితం అధికారులు చెప్పినారు కానీ 2.3 రోజుల నుండి దాసర్లపల్లి నడిగడ్డ నుండి ప్రతి రోజు స్టాక్ ఇసుక డంపు చేస్తున్నారు. పోలీస్ అధికారులు రంగపూర్ జాతరలో డ్యూటీలో ఉన్న క్రమంలో అదే అదునుగా చేసుకొని ఇసుకకు తెరలేపి పెద్దాపురం గ్రామం నుండి ప్రతి రోజు నాలుగు ఐదు ట్రాక్టర్లు 40 ట్రిప్పుల ఇసుక డంపు చేయడం జరుగింది కనుక రెవెన్యూ అధికారులు దీని మీద శ్రద్ధ వహించి అట్టి ఇసుకను సీజ్ చేసి ఇసుక మాఫియాను అరికట్టవలసిందిగా ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనుక అధికారులు ఇసుక పైనా నిఘా పెట్టి అరికట్టావాలిసిందిగా బీఆర్ఎస్ తరపున కోరడం జరిగిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్త రవీందర్ రావు కోరారు. మీరు పట్టించుకొని యెడల పెద్ద మొత్తంలో ఎమ్మార్వో ఆఫీసును ముట్టడి చేయడం జరుగుతుంది. తదుపరి ఉన్నంత అధికారులకు దృష్టికి తీసుకెళ్తామన్నారు. గతంలో అభివృద్ధి పనుల కొరకు ఇసుక తరలిస్తే మాజి ఎమ్మెల్యే పైన చాలా నిందలు మోపడం జరిగింది. ఇప్పటి స్థానిక ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేను ఇసుక మాపియ్య



అని అంటున్నావు మరి మీ కార్యకర్తలు చేస్తున్నా పని ఏమిటి మీరు ఎవ్వరు వచ్చిన మీ కార్యకర్తలు ఇసుక పోసిన డంపులు చూపిస్తాము.మీకు ఇసుకమీదా చిత్త సుద్ధి ఉంటే ఉన్నంత అధికారులకు ఆదేశాలు జారీ చేసి అక్రమ రవాణా ఇసుక బందు చెపియ్యాలి లేకపోతే ఇందులో మీ పాత్ర ఉంది అనడంలో ఏమాత్రము సందేహం లేదు అని అన్నారు. మీరు గెలిచి నెల 15 రోజులు కాలేదు అప్పుడే ఏమి అభివృద్ధి పనులు వచ్చినయని చెప్పేసి ఇసుక మాఫియా కు తెర లేపినారు అని చెప్పేసి పరిహారక ప్రాంతంలోని ప్రజలు చర్చించుకోవడం జరుగుతుంది అన్నారు. మండల బిఆర్ఎస్ పార్టీ తరుపున ఆందోళన చేయడం జరుగుతుంది ఒక ప్రకటనలో తెలిపారు.

ఏసీబీ అధికారులకు చిక్కిన సర్వేయర్



కల్వకుర్తి : కల్వకుర్తి పట్టణంలోని ఆర్డీవో కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్ వస్య నాయక్ శనివారం రాత్రి ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. మండలం లోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సిరాజ్ అనే రైతు వద్ద రూ.8వేలు లంచం తీసు కుంటూ ఏసీబీ అధికా రులకు రెడ్‌హ్యాండ్‌గా పట్టుబడ్డారు. ఆర్డీవో కార్యాలయంలో రాత్రి 7గంటలకు ఏసీబీ అధికారులు మాటు వేసి సర్వేయర్‌ను పట్టుకు న్నారు. ఈ సంఘటన కల్వకుర్తిలో సంచలనం రేపింది. అవినీతి అధికారులలో వణుకు మొదలైంది.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష



బిజినేపల్లి : ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జవహర్ నవోదయ విద్యా లయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం 26 కేంద్రాలలో విజయ వంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ తెలిపా రు. ఉమ్మడి జిల్లాలోని వివిధ జిల్లాల కలెక్టర్లు, విద్యా శాఖాధికారులు ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా పరీక్ష నిర్వహణను పర్యవేక్షిం చగా, వివిధ జిల్లాల ఎస్పీలు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రధాన చికిత్సా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల సంఖ్య 6602 గంగా పరీక్షకు హాజరైన విద్యార్థులు 5128 గాను ఆబ్సెంట్ అయిన విద్యార్థులు 1474గ గుర్తించడం జరిగిందని అధికారులు తెలియజేశారు. మొత్తం 77.67శాతం మంది పరీక్షకు హాజరయ్యారు.

కల్వకుర్తిలో దోపిడీ దొంగలు హల్ చల్

- వరుస దొంగతనాలతో పోలీసులకు దొంగల సవాల్



కల్వకుర్తి : కల్వకుర్తి ప్రాంతంలో దోపిడి దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతు న్నారు. పట్టణాలు, పల్లెలు అనే తేడా లేకుండా ఇంటికి తాళం కనపడితే చాలు ఆ ఇంట్లో దొంగతనం జరిగి తీరుతుంది. కల్వకుర్తి ప్రాంతంలో గత కొంతకాలం గా ఇదే పరిస్థితి నెలకొంది. దోపిడి దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడు తూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత కుమ్మరి శేఖర్ ఇంటి తాళాలు పగులగొట్టి ఐదు తులాల బంగారు ఆభరణాలు, నాలుగున్నర లక్షల రూపాయలను దొంగిలించారు. ఇంటికి తాళం వేసి ఉండడంతో దొంగలు తమ పని సులువుగా చేసుకొని బయటపడ్డారు. ఉదయం ఇంటి యజమానులు ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. ఇంట్లో ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో తీవ్ర ఆందోళన గురైన వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు క్లూస్ టీం తో వారి ఇంటికి చేరుకొని విచారణ జరిపారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన మీసేవ కేంద్రాల నిర్వహణ దరఖాస్తులకు 23 తుదిగడువు : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూలు జిల్లాలోని కోడేరు, వంగూరు, తాడూరు మండలాల్లోని తీగలపల్లి, మైలారం, కొండారెడ్డిపల్లి, తాడూరు కేంద్రాలలో మీసేవ నిర్వహణకు, అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఈనెల 23వ తేదీలోగా చేసుకోవాల్సిందిగా నాగర్ కర్నూల్ జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే.సీతారామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మీసేవ నిర్వహణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల లోబడి స్థానికులై ఉండాలని, డిగ్రీ అర్హతతో పాటు, కంప్యూటర్ పరిజ్ఞానం కచ్చితంగా ఉండాలని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ ఈ గవర్నెన్స్ సెక్రటరీ వారి పేరు మీద 500 రూపాయల డీడీని జతపరిచి, ఆసక్తిగల అభ్యర్థులు జనవరి 23వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు తమ అర్జీలను(దరఖాస్తు ఫారాలను) ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయల్లో అందజేయాలని, అదనపు కలెక్టర్ కే సీతారామారావు ప్రకటనలో తెలిపారు.



పిండి కొనుగోలు చేసేటప్పుడు రైతు ఆధార్ కార్డు తప్పనిసరి

- వ్యవసాయ మండల అధికారి సాయి రమేష్

తాడూర్ : పిన్ని సంచులు కొనుగోలు చేసేటప్పుడు రైతుల ఆధార్ కార్డు తప్పనిసరిగా నమోదు చేయాలని వ్యవసాయ అధికారి సాయి రమేష్ అన్నారు. తాడూరు మండల కేంద్రంలోని ఐతోలు గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఎరువుల దుకాణం తనిఖీ నిర్వహించడం జరిగింద అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు తమ పంటలకు యూరియా మరియు డిఏపి ఎరువులు కొనుగోలు చేసినప్పుడు ప్రతి పిండి సంచిని అమ్మేటప్పుడు ఖచ్చితంగా రైతు యొక్క ఆధార్ కార్డు నమోదు చేసి విక్రయించాలని డీలర్ ని కోరడం జరిగింది అలా అమ్మకాలు చేయకపోతే ఫర్టిలైజర్ యాక్ట్ ప్రకారం లైసెన్సులు రద్దు చేయడం జరుగుతది అని డీలర్ చంద్రశేఖర్‌ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇతర డీలర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జోగులాంబ-గద్వాల
ఆదివారం | జనవరి 21, 2024 | www.navatelangana.com



ఆలయ భూములు పరిశీలన

నవతెలంగాణ-అలంపూర్

జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాలకు సంబంధించిన భూములను శనివారం ఆలయ కార్యనిర్వాహణాధికారి పురేందర్ కుమార్, చైర్మన్ చిన్న క్రిష్ణయ్య పరిశీలించారు. ఈ భూములలో కొంతమేర కంప చెట్లు పెరగడంతో సాగుకు అనువుగా లేదని, కంప చెట్లను తొలగిస్తే సాగుభూమి పెరుగుతుందని తెలిపారు. కౌలు ఆదాయం కూడా పెరుగుతుందని అన్నారు. ఆలయ భూములలో పెరిగిన కంప చెట్లను జేసిబి సహాయముతో తొలగించేందుకు చర్య తీసుకుంటామన్నారు. గత 10 సంవత్సరాలుగా ఆలయ భూముల కౌలు బకాయి వున్న కౌలు దారులు, బకాయి వున్న మొత్తమును త్వరగా చెల్లించాలని, లేనిపక్షంలో న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఇంటింటికి కాషాయ జెండాల పంపిణీ



నవతెలంగాణ-అయిజ

అయిజ మండలం సంకాపురం గ్రామంలో ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ మందిరంతో శనివారం గ్రామస్తులు శ్రీరాముని కాషాయ జెండాలను గ్రామంలో శోభ యాత్ర నిర్వహించి జైశ్రీరామ్ అంటూ ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మాజీ సింగిల్ విండో సంకాపురం రాముడు, సూర్యనారాయణ, దేవరగోపాల్, శేఖర్, తిమ్మప్ప, రామలింగం, బజారి, రఘు, కృష్ణ, జయరాములు, గోపికృష్ణ, వెంకట్రాములు, సోమన్న, తదితరులు పాల్గొన్నారు

అలంపూర్ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-అయిజ

అయిజ మండలం పులికల్ గ్రామంలో శ్రీ భీరలింగేశ్వర, పార్వతి దేవి, గణపతి, నందీశ్వర, కనకదాస్, ధ్వజస్తంభ ప్రతిష్ట ఈనెల 22న జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఐజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు, ఉండవెల్లి మండల సింగిల్ విండో అధ్యక్షుడు గజేందర్ రెడ్డి, పులికల్ సింగిల్ విండో డైరెక్టర్ హనుమన్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుని మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేసిన పులికల్ గ్రామ ప్రజలు.

22న ఒకపూట సెలవు అధికార దుర్వినియోగం

నవతెలంగాణ-అలంపూర్



అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా ఈనెల 22న ఒకపూట సెలవును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ద్వారా అధికార దుర్వినియోగానికి పాల్పడిందని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. 22వ తేదీ మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు కేంద్ర సంస్థలు పారిశ్రామిక సంస్థలు మూతపడతాయని ప్రకటిస్తూ ప్రభుత్వం ఆఫీస్ మెమోరండంజారీ చేసిందని బిజెపి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధమైన చర్యలు తీసుకున్నట్లు వార్తలు వచ్చాయని పూర్తిగా మతపరంగా జరగాల్సిన వ్యవహారంలో ప్రభుత్వం రాజ్యం నేరుగా జోక్యం చేసుకునే దిశగా వేసిన మరో అడుగని విమర్శించారు. ఉద్యోగులు తమ మత విశ్వాసాలు వ్యవహారా శైలికి సంబంధించి వ్యక్తిగత ఇష్టాలకు అనుగుణంగా ఎంపిక చేసుకునే హక్కు కలిగి ఉంటారని కానీ ఇటువంటి సర్క్యులర్ జారీ చేయడం ద్వారా ప్రభుత్వం తన అధికారాలను తీవ్రంగా దుర్వినియోగ పరిచిందని అన్నారు. రాజ్యం ఎలాంటి మత రంగును కలిగి ఉండరాదని పేర్కొంటున్న రాజ్యాంగానికి సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు.

మాజీ మంత్రి ఆశయ సాధనకు పని చేద్దాం


- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవతెలంగాణ-ఊట్కూర్

మాజీ మంత్రి ఎల్కోటి ఎల్లారెడ్డి ఆశయ సాధనకు పనిచేద్దామని మక్తల్ నియోజవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శనివారం మండల పరిధిలో ని ఊట్కూర్‌లోని మాజీ మంత్రి వై.ఎల్లారెడ్డి నివాసంలో 9వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటాన్ని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి వై.ఎల్లారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ వనజ, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మి, పిఏసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, టిపిసిసి ఎన్నికల జాయింట్ కన్వీనర్ బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి, పూలి మామిడి గ్రామ సర్పంచ్ చిన్న సూరయ్య గౌడ్, పులిమామిడి మాజీ సర్పంచ్ సూరయ్య గౌడ్, ఎల్కోటి నారాయణరెడ్డి, జనార్దన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవికుమార్, మల్లేపల్లి అశోక్ మోహన్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు జగదీశ్వర్ గౌడ్, శివరామరాజు, గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రింగ్‌బాల్ సెలక్షన్ ప్రారంభం



నవతెలంగాణ-ఊట్కూర్

మక్తల్ పట్టణంలో సాయిజ్యోతి స్కూల్లో జిల్లాస్థాయి రింగ్‌బాల్ సెలక్షన్ కార్యక్రమాన్ని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు టీవీలకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచండి

నవతెలంగాణ-గట్టు



మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు నరసింహులు అద్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలోని ఆయన మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నాయి. కనుక విద్యార్థుల పైన తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ రెండేళ్ల కాల వ్యవధిలోని మంచి చదివితే మంచిగా మార్కులు వస్తాయని ఆయన అన్నారు. అంతేకాకుండా విద్యార్థి తల్లిదండ్రులకు ముఖ్యంగా వారు ప్రతి రోజు పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయులు ఏం చెప్పారు. వాటిని అడిగి తెలుసుకోవాలని తెలియజేశారు. అంతేకాకుండా టీవీలకు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి ప్రతిరోజు వారి చదివించవలసిన బాధ్యత విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపైనే ఉంటుందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలోని పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డబుల్ ఓట్లను గుర్తించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

ఓటరు జాబితాలో డబల్ ఓట్లు ఉన్న వారి ఇంటికి బీఎల్‌ఓలు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వారి ఆమోదంతోనే ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలని కలెక్టర్ బీ.ఎం.సంతోష్ బూత్‌స్థాయి అధికారులకు ఆదేశించారు. శనివారం స్పెషల్ క్యాంపైన్ సందర్భంగా గద్వాల్ నియోజకవర్గంలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్‌లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు-చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్‌ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గద్వాల్ నియోజకవర్గం పరిధిలో మున్సిపాలిటీలో గల 218, 264, 265, ఎంఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల పోలింగ్ కేంద్రాలను 244, 245, 246, 247, జమ్మిచేడు ప్రభుత్వ పాఠశాలలో 298, 299, 300, 301 పోలింగ్ కేంద్రాలను సందర్శించి ప్రత్యేక శిబిరాల నిర్వహణ తీరుతన్నులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రంలో బీఎల్‌ఓల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం-6, 7, 8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య ఎంత, కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పులపై మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు. వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బీఎల్‌ఓలను అడిగి తెలుసుకున్నారు. ఫారం-7 జనరేషన్ ఎలా చేస్తునారని, బీయల్‌ఓ యాప్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదుకు, మార్పులు, చేర్పులు, తొలగింపులకు వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. ఫోటో, డబల్ ఎంట్రీ, ఇతర పొరపాట్లు లేకుండా సరిచేయాలని తెలిపారు. ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూతులలో కొనసాగుతాయని, ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలన్నారు. లేనివారు వెంటనే ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవగాహన కలిగించాలన్నారు. ప్రత్యేక శిబిరాల అనంతరం బూతుస్థాయి అధికారులు, సూపర్వైజర్లు ఇంటింటా సర్వే చేపట్టి అర్హత గల ఏ ఒక్క ఓటరు మిగిలిపోకుండా ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. ఓటర్ టర్న్ అవుట్ తక్కువగా ఉన్న చోట ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఓటరు జాబితాలలోని డబుల్ ఎంట్రీలను గుర్తించి రిమార్క్‌లతో కూడిన చెక్‌లిస్ట్ జాబితాను బీఎల్‌ఓలకు ఇచ్చి ఇంటింటి సర్వే ద్వారా పరిశీలించి నివేదికను రూపొందించి అందజేయాల్సిందిగా సూచించారు. మృతి చెందిన వారి మరణ ధ్రువీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యుల నుండి సేకరించి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వివిధ కారణాల వల్ల ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలు మారినట్లైతే, ఈ విషయాన్ని క్షేత్రస్థాయిలో ఓటర్లకు తెలియజేయాలని, తద్వారా వారు పోలింగ్ సమయంలో గందరగోళానికి గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోగల్గుతారని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఆర్.ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సూపర్వైజర్స్ మృదుల వర్షిణి, బాబా, మదన్ మోహన్, బీఎల్‌ఓలు అరుణ, పద్మ, పుష్ప, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



నిర్లక్ష్యం ప్రమాదాలకు నిలయం : కలెక్టర్

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ప్రమాదాల నివార ణకు ప్రతి ఒక్కరు సీటుబెల్టు, హెల్మెట్ ధరించి వాహనం నడిపేలా ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.ఎమ్.సంతోష్ తెలిపారు. శనివారం కలెక్టర్ ఛాంబర్లో జాతీయ రోడ్ భద్రత మాసోత్సవం 2024 సందర్భంగా కలెక్టర్ మాసోత్సవాల పోస్టర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని, ప్రమాదాలకు గురయ్యే అవకాశం తక్కువగా ఉంటుందని తెలిపారు. జిల్లాలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రత్యేక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, అనేక ప్రమాదాల నుండి రక్షిస్తుందని తెలిపారు. కారు నడిపే వారు, ప్రయాణించే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపరాదని, మద్యం సేవించి వాహనం నడుపరాదని తెలిపారు. ప్రయాణికులను గమ్యస్థానానికి చేరవేసే ఆటోలు, జీపులు ఇతర ప్రైవేట్ రవాణా వాహనాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని తెలిపారు.వాహనదారులు రహదారులలో విధించిన వేగ పరిమితిని మించి అతివేగంగా ప్రయాణం చేయరాదని, తప్పనిసరిగా నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని, కాపలా లేని రైల్వే క్రాసింగ్ వద్ద జాగ్రత్త పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద జాగ్రత్త వహించాలని, వాహనాన్ని ఎడమ వైపు, కుడి వైపు వెళ్ళేప్పుడు తప్పనిసరిగా ఇండికేటర్లు ఉపయోగించాలని, అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి పురుషోత్తం రెడ్డి, డీ.ఆర్.డి.ఏ అధికారులు ఉమాదేవి, నాగేంద్రం, డిపిఆర్‌ఓ చెన్నమ్మ పాల్గొన్నారు.

జిల్లాలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

- ఆధార్ సెంటర్లను పెంచాలి
- మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి
- అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-జోగులాంబ గద్వాల

జిల్లాలోని ప్రజా సమస్యల పరిష్కారం కొరకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం చొరవ చూపాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో ఆధార్ సెంటర్ల సంఖ్యా తక్కువగా ఉండటం వల్ల ఆధార అనుసంధాన ప్రక్రియ వేగవంతం కావడం లేదని దీనివల్ల ప్రజలు తమ విలువైనటువంటి సమయాన్ని డబ్బులను ఆధార్ సెంటర్లకే వెచ్చించాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ ప్రతి సంక్షేమ పథకం ఆధార్‌తో ముడి పెడుతున్నారని అందువల్ల ప్రజలు ఆధార్ సెంటర్లో చుట్టూనే తిరుగుతున్నారన్నారు. సర్వర్ బిజీ లేకపోతే రోజుకు 40మందికి మాత్రమే ఆధార్‌లను అనుసంధానించే ప్రక్రియ వేగవంతం అవుతుందని సర్వర్ బిజీ అయితే ఆధార్ అనుసంధాన ప్రక్రియ మరింత నిదానంగా జరుగుతుందన్నారు. జిల్లాలోని జనాభాకు సరిపడా ఆధార్ సెంటర్లు అందుబాటులో లేకపోవడం వల్ల ఉన్న ఆధార్ సెంటర్ యజమానులు ఇష్టారీతిలో డబ్బులు వసూలు చేస్తున్నారని ప్రజల సంఖ్యా కనుగుణంగా కనీసం ప్రతి మండలానికి మూడు ఆధార్ సెంటర్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జూరాల ప్రాజెక్టు, ఆర్డిఎస్ దిగువన ఉన్న సాగుకు అధికారులు క్రాఫ్ హాలిడే ప్రకటించారని కనీసం ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం వల్ల పంటలు వేసిన రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పుడు ఆ పంటలకు ఎవరు బాధ్యత వహిస్తారని అన్నారు. జిల్లాలో రైతుల పండించిన ఎండుమిర్చి పంటకు గిట్టుబాటు ధర పడిపోతుందని 15 రోజుల క్రితం ఎండుమిర్చికి 26 నుంచి 30 వేల రూపాయలు పలికిన ధర ఇప్పుడు కేవలం పది నుండి 13 వేల రూపాయలకు పడిపోయిందని బ్యాడిగా రకానికి చెందిన ఎండుమిర్చికి కూడా పూర్తిస్థాయిలో ధర తగ్గుతున్నదని కాబట్టి రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల్లో దాదాపుగా 100 గ్రామ పంచాయతీలకు పైగా బస్సు సౌకర్యం అందుబాటులో లేదని దీనివల్ల ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం లక్ష్యం నెరవేరకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి గ్రామ పంచాయతీకి బస్సు సౌకర్యం అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో పూర్తిస్థాయిలో కాంక్రీట్ నిర్మాణం చేపట్టి టెండర్లు పిలిచి దుకాణాల సముదాయాన్ని ప్రారంభించి కనీస వసతులు కల్పించి, వాటర్ ప్లాంట్‌ను కూడా వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉపాధి కూలీలకు పూర్తిస్థాయిలో ఉపాధి పని దినాలు కల్పించి ప్రజలకు వెంటనే డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నెలకు ఒకసారి నీటి పరీక్షలు చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని గ్రామపంచాయతీ అధికారులకు, ప్రజలకు ఇవ్వాలని నీటి కాలుష్యం జరిగినట్లు తెలితే అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో నెలకు ఒకసారి నీటి పరీక్షలు జరిపి నీటి కిట్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పై సమస్యల పరిష్కారం కొరకు జిల్లా అధికార యంత్రాంగం స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని లేని పక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ ఈదన్నా పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- సమ్మెలో వంట నిర్వాకులు

నవతెలంగాణ-ఉండవల్లి

ప్రభుత్వం పేద విద్యార్థులకు కడుపునిండా భోజనాలు పెట్టించాలని సంకల్పంతో మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసింది. ఈ పథకంలో వంట నిర్వాహకులకు గిట్టుబాటు కూలి పనికి తగిన వేతనం లభించకపోవడంతో శనివారం సమ్మెబాటలో పాల్గొన్నారు. వంట నిర్వాహకులు సమ్మెలో పాల్గొన్నం దువలన ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు భోజనాలు కరువయ్యాయి. విద్యాశాఖ అప్రమత్తమై తాత్కాలికంగా కూలి డబ్బులతో వంటలు చేయించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు కొనసాగించారు. ఒక్క రోజుకి విద్యాశాఖ ఇబ్బందుల మధ్యన పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతలేని రుచికరమైన భోజనాలు విద్యార్థులకు అందలేక తినలేక పాడవేశారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు కూలీలతో చేయించడంతో ఆయా పాఠశాలను ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని చేయించిన ప్రయోజనం లేకుండా పోయింది. మెనూ ప్రకారం లేకపోతే చాలామంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు భోజనాలు తినలేక వదిలేసి వెళ్లారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన వంట ఏజెన్సీలకు. పనికి తగిన వేతనం ఇచ్చి. నిత్యవసర వస్తువులు ధరలు పెరగడం వలన గిట్టుబాటు లభించే విధంగా ప్రభుత్వం, అధికారులు చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేస్తున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు వారానికి మూడుసార్లు గుడ్లు ఇవ్వాల్సి ఉంది. గుడ్డు ధర ప్రభుత్వం ఐదు రూపాయలు ఇస్తుందని. ప్రైవేట్ వ్యక్తుల దగ్గర గుడ్డు కొనుగోలు చేస్తే ఏడు రూపాయల పైసలు అమ్ముతున్నట్లు. ఒక గుడ్డి మీద రెండు రూపాయల 50పైసలు నష్టపోతున్నామని వంట నిర్వాహకురాలు తుల సమ్మ తెలిపారు. ప్రభుత్వం ఎన్నోసార్లు మమల్ని మోసగిస్తూ వస్తుందని. భోజనం వంట నిర్వాహకులకు 17సంవత్సరాలు నుంచి చేస్తున్న ఇంతవరకు గిట్టుబాటు సొమ్ము లభించలేదని నిర్వాకురాలు ఆవేదన వ్యక్తపరిచారు.

ప్రభుత్వం గౌరవ వేతనం పెంచుతామని మోసంగించింది..

మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో వడ్డించే పంట నిర్వాహకులకు గౌరవేతనం పెంచుతామని అప్పటి ప్రభుత్వం తెలిపి మోసగించింది. నిత్యవసర రేట్లు పెరిగి కూలీలు దినసరి ధర లు పెరగడం వలన కూలీల రేట్లు కూడా పెరిగినట్లు అంతకు హీనంగా మా జీవితాలు గడుప ుతున్నాం. మమ్మల్ని ప్రభుత్వం పట్టించుకోకపోతే నిరంతర సమ్మె కొనసాగిస్తాం.

- తులసమ్మ, వంట నిరోహకరాలు

విద్యార్థులకు భోజనాలు ప్రత్యామ్నయ ఏర్పాటు..

మధ్యాహ్నం భోజన నిర్వాహకులు సమ్మెలో ఉన్నందువలన ప్రత్యామ్నంగా విద్యార్థులకు భోజనాలు కొనసాగిస్తున్నాం. ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ పాఠశాలలోని అందరి విద్యార్థులకు భోజనాల ఏర్పాటు చేశాం.

-శివప్రసాద్, మండల విద్యాధికారి



పోలింగ్ కేంద్రాలను పరిశీలిన

నవతెలంగాణ-క్రిష్టా

క్రిష్ణా మండలంలోని పోలింగ్ బూతులను శనివారం నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని గుడెబల్లూర్, క్రిష్ణా పోలింగ్ బూత్లను తనిఖీ చేసి మాట్లాడుతూ శని, ఆదివారంలో ఓటరు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని అన్ని బూతులలో బీఎల్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి ఓటరు చేర్పులు, మార్పులను, 18 సంవత్సరాల నుండిన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా చేర్పించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. తప్పులు లేని ఓటరు జాబితాను సంసిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ దయాకర్ రెడ్డి, గిర్ధవర్ అమర్నాథ్ రెడ్డి, బిఎల్వొలు అంజమ్మ, మీనాక్షి ఉన్నారు.

దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు తనిఖీలు



నవతెలంగాణ-మరికల్

మండల కేంద్రంలో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, జ్యోతి, షాపులను తనిఖీ నిర్వహించారు. పాలిథిన్ కవర్లు లేదా ప్లాస్టిక్ కవర్లు, అమ్మకూడదని 4 రోజుల నుండి వీధుల గుండా టామ్‌టామ్ వేయించామని పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు తెలిపారు. వ్యాపారస్తులు పంచాయతీరాజ్ శాఖకు సహకరించాలని కోరారు. నేటి నుంచి మటన్ షాప్, కిరాణం, హోటల్ తదితర వ్యాపారస్తులు ప్లాస్టిక్ కవర్లు, అమ్మ కూడదని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

కళామణి అవార్డు అందుకున్న ఎర్రవల్లి విద్యార్థిని వింధ్యశ్రీ

నవతెలంగాణ-ఇటిక్యాల

మండల పరిధిలోని శ్రీ సరస్వతి టెక్నో స్కూల్ విద్యార్థిని మహతి హార్ట్ థియేటర్స్ వేదిక శ్రీ త్యాగరాయ గాన సభ ప్రధాన మందిరం. చిక్కడపల్లి హైదరాబాద్ ఆధ్వర్యంలో జరిగిన మధురనాట్యకాంతి మకర సంక్రాంతి ప్రశంస పత్రం అందుకున్న తమ స్కూల్ విద్యార్థిని 10వ తరగతి చదువుతున్న వింధ్యశ్రీకి కళామణి అవార్డు అందుకున్నందుకు గాను పాఠశాల చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు. డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నృత్యం పరమ పవిత్రమైన కళా స్వరూపం మానవ జీవితంలో ధార్మిక వైభవం నవరసం మనోహరం అభినయ వాచక అంగీకం సామాగ్ర మహానాటి స్వరూపం కలకు అంకితమై బాల్యం నుండే నాట్యభ్యాసంతో శెట్టి అమరేష్ వద్ద ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేస్తూ పలు మహాకళ వేదికలపై దివ్య నర్తకణంతో ప్రేక్షక మహాశయులను ఆనంద వసంత లోకాలలో విహరింపజేస్తున్న మీ నిరంతర సాధన అర్షనీయం, అభిలసనీయం. మన సంస్కృతిని ఆరాధిస్తూ నాట్య రూపంలో పరిపోసిస్తున్న మీ తల్లిదండ్రులకు నమస్కరిస్తూ మీ ప్రతిభను అభినందిస్తూ మహతి ఆర్ట్ థియేటర్స్ ప్రతిష్టాత్మక కళామని బిరుదుతో సత్కరిస్తున్నందుకు మీరు మా పాఠశాల విద్యార్థినిగా కొనసాగుతున్నందుకు అభినందిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మధులిక రెడ్డి, ప్రిన్సిపాల్స్ నందిని కేని, వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కందులు కొనుగోలు ప్రారంభం..

నవతెలంగాణ-ఉండలవల్లి

అల్లంపూర్ చౌరస్తాలోనీ వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ఎమ్మె ల్యే విజయుడు చేతుల మీదుగా కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జిల్లాస్థాయి అధికారులు ఎమ్మెల్యే విజయుడు కలుగొట్ల వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ గజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తు న్నట్లు అధికారులు వెల్లడించారు. రైతులకు కొనుగోలు కేంద్రం ద్వారా న్యాయం జరుగుతుందని అధికారులు ఆశించారు. కార్యక్రమంలో మార్క్ ఫైట్ డిఎం భాస్కర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డిఎం పుష్పలత వ్యవసాయ అధికారి ఏడి సక్రి నాయక్ మండల స్థాయి అధికారులు చైర్మన్ గజేంద్రరెడ్డి సీఈఓ భరత్ రైతులు పాల్గొన్నారు.



నిబంధనలు తొలగించి నేరుగా కొనుగోలు చేయండి..

ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దిగుబడులు తగ్గి రైతులు పూర్తిగా నష్టపోయారని ప్రభుత్వం స్పందించి నేరుగా ఎటువంటి నిబంధనలు లేకుండా కందులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 12శాతం తేమ నాపలు పుల్లలు వంటివి తీసివేసి నాణ్యత ప్రమాణాలతో తీసుకురావాలని అధికారులు చెప్పడం వలన రైతులు ప్రభుత్వం శ్రీకారం పద్ధతిలో కొనుగోలు చేయడం వలన రైతు నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి కందను కొనుగోలు ఎటువంటి నిబంధన లేకుండా కొనుగోలు చేయాలని రైతుల ఇబ్బంది లేకుండా తెచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
5
ఆదివారం | జనవరి 21, 2024 | www.navatelangana.com

అందుబాటులో ఉండేలా
వైద్యాధికారులు పనిచేయాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

నవ తెలంగాణ ఊట్కూర్
ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేలా వైద్యాధి కారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు శనివారం ఊట్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపి ఎంతమంది వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అలాగే లేబరేటరీ మెడికల్ స్టోర్ తనిఖీ చేశారు. ఉద్యో గుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం ఊట్కూరు లో చేపట్టిన ఓటర్ల ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని బిఎల్ఓ ల తో మాట్లాడుతూ సమాచారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం పులిమామిడి గ్రామంలోని పీహెచ్ డి ని ఆకస్మికతనికి చేసిన కలెక్టర్ అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. అలాగే లేబరేటరీ తనకి చేసి ఫార్మసీ పరిశీలించి ఇండెంట్ ఎలా ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు

ఆరోగ్య ఉప కేంద్రంలో
అగ్ని ప్రమాదం

నవతెలంగాణ - తెలకపల్లి
ఆరోగ్య ఉప కేంద్రంలో అగ్ని ప్రమాదంలో మందులు ,మెడికల్ మెటీరియల్స్ దగ్ధమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక హెడ్ కానిస్టేబుల్ జి వెంకటేశ్వర్లు అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఆలేరు ప్రాథమిక ఉప కేంద్రం నిర్వహించబడుతుంది శనివారం ఆరోగ్య సిబ్బంది తమ విధులలో భాగంగా ఉప కేంద్రానికి వెళ్లగా ఆరోగ్య ఉప కేంద్రంలోని ప్రజలకు అవసరమైన మందులు ఆరోగ్య మెటీరియల్ దగ్ధమై కనిపించడంతో వెంటనే పై అధికారులకు ఆరోగ్య సిబ్బంది తెలియజేయడంతో వారు సంఘటన స్థలానికి వెళ్లి సమాచారం ఇచ్చినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు మెడికల్ ఆఫీసర్ శివరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే కఠిన చర్యలు
మరికల్ : మరికల్ మండలంలోని పలు గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నారాయణపేట డిఎస్పి కే. సత్యనారాయణ హెచ్చరించారు. శనివారం నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిరుపేదలకు రేషన్ దుకాణ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంను కొందరు వ్యాపారులు కిలో లెక్కల కొనుగోలు చేసి పక్క రాష్ట్రమైన కర్ణాటకకు తరలిస్తున్నారని మాకు సమాచారం అందింద అన్నారు. నారాయణపేట జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మరికల్ ,ధన్వాడ నర్వ , మండలాల్లోని పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి అట్టి అక్రమ వ్యాపారులపై కేసు నమోదు చేస్తామన్నారు.ఇప్పటివరకు 60 కింటలపైగా బియ్యాన్ని పట్టుకున్నట్లు ఆయన వివరించారు. ధన్వాడ మరికల్ మండలాల్లో కేసులు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న బియ్యాన్ని కొనుగోలు చేయకూడదన్నారు ఇలాగే నిర్లక్ష్యంగా రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తే అట్టి వారిపై పీడియాక్ట్ టు కేసు నమోదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ విలేకరుల సమావేశంలో సీఐ రాజేందర్, మరికల్ ఎస్సై హరిప్రసాద్ రెడ్డి, ధన్వాడ ఎస్సై రమేష్ కుమార్, నర్వ ఎస్సై కుర్మయ్య కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత
తెలకపల్లి : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్ఐ రామేశ్వర్ రెడ్డి అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్నారం గ్రామానికి చెందిన ఎండి ఉస్మాన్ శనివారం సాయంత్రం లక్నారం గ్రామస్థుల వద్ద తక్కువ ధరకు రేషన్ బియ్యంకొని నాగర్ కర్నూలు లోని కోళ్ల ఫారాలకు అధిక ధరలకు అమ్మడానికి తరలిస్తుండగా పక్క సమాచారంతో ఎన్ఫోర్స్మెంట్ ఉప తాసిల్దార్ రామ్మోహన్ పట్టుకొని సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి రేషన్ బియ్యాన్ని పట్టుకొని పంచనామా చేసి 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీన పరచుకుని భద్రత నిమిత్తం ఎం ఎల్ ఎస్ పాయింట్ తరలించినట్లు ఎస్సై తెలిపారు ఎన్ఫోర్స్మెంట్ ఉపదాసిల్దార్ రామ్మోహన్ ఫిర్యాదు మేరకు నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామేశ్వర్ రెడ్డి తెలిపారు.

ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి..
వెల్దండ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వెల్దండ మీదుగా వెళ్తున్నరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు సింగల్ విండో డైరెక్టర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్ , కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి ఆధ్వర్యంలో అందజేశారు. అలాగే వైద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి సుధాకర్, కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం మత్రిని పూలమాలలో ఘనంగా సన్మానించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అడనపు భవన నిర్మాణానికి గతంలో మంజూరు చేసిన రూ . 50 లక్షల సరిపోక పోవడంతో భవన నిర్మాణ పనులు అర్థాంతరంగా నిలిచిపో యాయని , భవన నిర్మాణం కోసం అదనంగా మరో రూ. 50 లక్షలు మంజూరు చేయాలని వారి వినతి లో మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే మంజూరు చేస్తానని హామీలు ఇచ్చారు. అదేవిధంగా వెల్దండ మీదుగా వెళ్తున్న జిల్లా మంత్రి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు సైతం పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు , వెంకటేష్ , సుమలత , కాంగ్రెస్ నాయకులు నారాయణ , రషీద్, గ క్రిస్టల్, లోకేష్, రాజు, చంద్రశేఖర్, భరత్, ఆనంద్, శివరాజ్ , రమేష్, రామకోటి యాదవ్, శివ, శేఖర్, భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ శాంపిల్ సర్వే
కందనూలు : జాతీయ గణాంక మరియు కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ తెలంగాణ రాష్ట్ర ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ నుండి వచ్చిన స్టాటిస్టికల్ అధికారి కొమ్మెర సతీష్ కుమార్ వనపట్ల రెవెన్యూ గ్రామంలో గృహ వినియోగ మరియు ఖర్చుల తీరుపై సర్వే నిర్వహించారు. సీనియర్ స్టాటిస్టికల్ అధికారి ఎన్ డి ప్రమోద్ పర్యవేక్షించారు. ఈ సర్వేలో భాగంగా గ్రామంలోని 211 కుటుంబాలను జాబితా చేసి అందులో 18 కుటుంబాలను శాస్త్రీయ సంఖ్యాక పద్ధతి ద్వారా ఎంపిక చేసి వారి విద్యార్హతలు, పని, ఆహారం, ఆరోగ్యం, జీవన విధానం, నీటి సదుపాయం, వంట గ్యాస్, వంట చెరకు, రేషను బియ్యం అందుబాటు, నిత్యావసర ఖర్చులు, వినియోగం , మొదలగు వాటి గూర్చి సర్వే లో తెలుసుకున్నారు. దేశ అభివృద్ధి లో భాగంగా పథకముల రూప కల్పన కు బడ్జెట్ కేటాయింపులకు, స్థూల జాతీయఉత్పత్తి గణన కి , తలసరి ఆదాయ గణనకి ఈ సర్వే మూలాధారం అని తెలియ చేశారు. ఈ సర్వే లో సేకరించిన సమాచారం పూర్తి గోప్యంగా ఉంచబడుతుంది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండకింది రజిత మన్నేపురెడ్డి , కార్యదర్శి రవీందర్, అంగన్వాడీ టీచర్లు హేమలత , అలివెలమ్మ, ఆశ వర్కర్లు లక్ష్మి , రాణీ, తిరుపతమ్మ , కారోబార్ కుర్మయ్య పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి
నవతెలంగాణ - ధన్వాడ
కొండాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోలి విద్యార్థులకు పోలీస్ కళాబృందం వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని, బాల్యవివాహాలు, చైల్డ్ లేబర్, అతిగా సెల్ఫోన్ వినియోగం, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, దొంగతనాలు, మూఢనమ్మకాలు, యుక్త వయసులో యువత ఆకర్షణ, అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మాటల ద్వారా పాటల ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ధన్వాడ ఎస్సై రమేష్ మాట్లాడుతూ... విద్యార్థులు స్కూల్, కాలేజ్ వయస్సు వచ్చేసరికి ఆకర్షణకు ప్రేమ, వ్యామోహానికి గురై జీవితాలు నాశనం చేసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, కళాబృందం పోలీసులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, రుక్యా నాయక్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశ ఏర్పాట్లను పరిశీలన
నవ తెలంగాణ- ఊట్కూర్
మక్తల్ పట్టణంలో ద్వారక ఫంక్షన్ హాల్ లో నేడు జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశ ఏర్పాట్లను శనివారం మక్తల్ నియోజకవర్గం శాసన సభ్యులు వాకిటి శ్రీహరి పరిశీలించారు అక్కడ ఉన్న వారితో మాట్లాడుతూ ఏర్పాట్లపై ఆరా తీశారు ఈ కార్యకమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి
నవ తెలంగాణ ఊట్కూర్
అన్ని గ్రామాలలో ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని తహసిల్దార్ శివ శ్రీనివాస్ అన్నారు 20 21 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదుపై ప్రత్యేక కార్యక్రమం జరుగుతుంది ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామంలో నెంబర్ 22 33 34 పెద్ద జట్రం గ్రామంలో నెంబర్ 19 20 అవుసలోని పల్లి గ్రామంలో నెంబర్ 16 17 బిజ్వ ర్ గ్రామంలో నెంబర్ 11 12 13 ముగ్దంపూర్ గ్రామంలో 18 నెంబర్ బూత్ ల దగ్గర నూతనంగా ఓటర్లు నమోదు చేసుకుని వాటిని తదితర అంశాలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి
-ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి
గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండలంలోని బెక్కర గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వకుర్తి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని అన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాల్వకు సంబంధించి పనులు పూర్తి చేయించడం జరిగిందని, ప్రస్తుతం డిస్ట్రిబ్యూషన్ కెనాల్స్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నందున అన్ని కుదురుకున్న తర్వాత సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రాజకీయాలు పక్కన పెట్టి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, స్థానిక జెడ్పిటిసి భరత్ ప్రసాద్, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ, కొండూరు గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు జిల్లా నుండి 10 ప్రదర్శనలు ఎంపిక
నవ తెలంగాణ- కందనూలు
జనవరి 1వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఆన్లైన్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో 287 ప్రదర్శనలు విద్యార్థుల నుండి ఆన్లైన్లో నమోదు అయ్యాయని అందులో నుండి నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థుల యొక్క10 ప్రదర్శనలు మరియు ఉపాధ్యాయుల ఒక ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడినాయని జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ యం. గోవిందరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ స్థాయిలో నిలిచిన ప్రదర్శనలు మాత్రమే రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొంటారు. ఆరోగ్యము అనే ఉప అంశములో జూనియర్ స్థాయిలో 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కారువంగ విద్యార్థి రాజు రూపొందించిన సెలైన్లో గ్లూకోస్ అయిపోయినప్పుడు పేషెంట్ ను కాపాడే సెన్సార్ అనే ప్రదర్శన సీనియర్ స్థాయిలో 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోటపల్లి విద్యార్థి పూజ రూపొందించిన గుండె మరియు ఊపిరితిత్తులు అనే ప్రదర్శన. పర్యావరణహిత జీవన విధానం అనే ఉపాంశము జూనియర్ స్థాయి 1. గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల కొల్లాపూర్ విద్యార్థి రిశ్వాంత్ రూపొందించిన ఆటోమేటిక్ ఫైర్ అలారం సీనియర్ స్థాయి 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాదారం మోహన్ అనే విద్యార్థి రూపొందించిన మూడవ కన్ను వ్యవసాయం అనే ఉపాంశం:: 1. ప్రాథమికోన్నతపాఠశాల కారుకొండ విద్యార్థిని సానియా రూపొందించిన సోలార్ సిస్టంతో వ్యవసాయం అనే ప్రదర్శన సీనియర్ స్థాయిలో 1. కేకే రెడ్డి ఉన్నత పాఠశాల తెలకపల్లి సాయి సాత్విక్ అనే విద్యార్థి రూపొందించిన మల్టీపర్పస్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ కమ్యూనికేషన్ మరియు రవాణా అనే ఉపఅంశంలో:: జూనియర్ స్థాయిలో 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాల హర్ష అనే విద్యార్థి రూపొందించిన మల్టిపుల్ ఫ్రీ ఎనర్జీ ఈ- బైక్ అనే ప్రదర్శన సీనియర్ స్థాయిలో 1. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఖలీలుల్లా ఖాన్ రూపొందించిన సోలార్ వెహికిల్ వైర్లెస్ చార్జింగ్ టు అదర్ డిస్చార్జ్ వెహికల్ గణన నైపుణ్యం అనే ఉపఅంశంలో జూనియర్ స్థాయి 1. ఆక్స్ఫర్డ్ హై స్కూల్ అచ్చంపేట విద్యార్థి సోనియా రూపొందించిన త్రీడి మరియు 2డి ఆకారాలు సీనియర్ స్థాయి 1. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రఘుపతి పేట విద్యార్థి శివ రూపొందించిన సెక్యూరిటీ హెూమ్ అనే ప్రదర్శన ప్రాథమికోన్నత పాఠశాల తిప్పారెడ్డిపల్లి ఉపాధ్యాయురాలు వనజ రూపొందించిన మ్యాథమెటిక్స్ ఇన్ మదర్స్ ల్యాబ్ యూజింగ్ బ్యాలెన్స్ స్కేల్ మెథడ్ అనే ప్రదర్శన రాష్ట్రస్థాయికి ఎంపికైంది. మరియు సైన్స్ సెమినార్ లో జిల్లా పరిషత్ పెద్దకొత్తపల్లి విద్యార్థిని వైష్ణవి రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడింది. ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు మరియు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రదర్శనలను తేది 22.01.2024 సాయంత్రం ఐదు గంటల లోగా ఆన్లైన్ లింకులో నమోదు చేయాలని ఆయన కోరారు.

న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండాలి : సీనియర్ సివిల్ జడ్జి
నవతెలంగాణ- బిజినేపల్లి
సమాజంలోని ప్రతి ఒక్కరికి న్యాయ వ్యవస్థ పై నమ్మకం ఉండాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి సబిత విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్ కు ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ.మనం బాగుండాలి మన పక్క వారు కూడా బాగుండాలని మొదటగా విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఏ వయసులో చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలో విద్యార్థులు గ్రహించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల కృతజ్ఞతా భావంతో. సేవా భావంతో ఉన్నప్పుడు సమాజం గౌరవిస్తుందని అన్నారు. సమాజంలో ఎన్ని చట్టాలు ఉన్నాయి ఆ చట్టాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు.చట్టాలు ఎందుకు ఏర్పడతాయి అంటే ప్రతి ఒక్కరు డిసిప్లిన్ గా ఉండటానికి అని అన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం. సమాచార హక్కు చట్టం. తదితర చట్టాలపై ప్రతి ఒక్కరికిఅవగాహన కలిగి ఉండాలన్నారు.ఆకాశంలోసోలార్ సిస్టం లో నవగ్రహాలు ఒక పద్ధతి ప్రకారం వాటికి నిర్దేశించిన కక్షలు తిరుగుతున్నట్లు మనం కూడా సమాజంలో ఎవరి పద్ధతిలో వారు స్నేహభావంతో పక్క వారికి ఇబ్బంది కలగకుండా జీవించాలన్నారు. మహనీయులు పెద్దలు మహాత్మా గాంధీ డాక్టర్ అంబేద్కర్. ఈ సొసైటీ కి ఒక పద్ధతిని నేర్పారు అందుకే వారు మహనీయులయ్యారు. మనం కూడాఒక పద్ధతి ప్రకారం జీవించాలని అన్నారు. విద్యార్థులకు నాలెడ్జ్ పెరగాలి. నావల్ల ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలవకూడదనేది ఒక ఆటిట్యూడ్గావాలి. సక్సెస్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం ఉండాలి సేవ పూర్వకంగా జీవించే విధంగా ముందుకు సాగాలి. మోటివేషన్ చేసే విధంగా నేను నా ఊరు నా జిల్లా నా రాష్ట్రం నా దేశం ప్రపంచం బాగుండాలని ఉద్దేశం ప్రతి ఒక్కరిలో ఉన్నప్పుడు ఏదైనా సాధిస్తామని గుర్తుంచుకోవాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు చిన్నపిల్లలకు వృద్ధులకు వికలాంగులకు ఉచితమైన న్యాయం అందించడం జరుగుతుందని. దీని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఇక్కడికి వచ్చే ప్రతి వారికి న్యాయం అందుబాటులో ఉంటుందని ఆమె తెలిపారు.ఈ సదస్సులో మధుసూదన్ రావుఅడ్వకేట్. .బోనాసి రామ్ చందర్ అడ్వకేట్ హైకోర్టు మెంబర్. శ్యాం ప్రసాద్ రావు అడ్వకేట్. శ్రీరామ్ అడ్వకేట్. పాఠశాల ప్రిన్సిపల్ సుమతి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

రెండవ రోజు స్థాయి సంఘ సమావేశాలు
నవతెలంగాణ - నారాయణపేట టౌన్
జిల్లా పరిషత్ కార్యాలయం లో 1వ స్థాయి సంఘం (ప్రణాళిక మరియు ఆర్థిక),7వ (నిర్మాణ పనులు) స్థాయి సంఘం సమావేశాలు రెండవ రోజు శనివారం జెడ్పి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కె.వనజ ఆంజనేయులు గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతు విద్యుత్ శాఖకు సంబంధించిన వ్యవసాయ బావుల విద్యుత్ కనెక్షన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. 3,212 దరఖాస్తులు రాగ 1,684 లకు మాత్రమే విద్యుత్ కనెక్షన్స్ ఇచ్చారని మిగిలినవీ ఎప్పుడు ఇస్తారని,ఎందుకు ఆలస్యం అవుతుందని ప్రశ్నించారు. త్వరగా కనెక్షన్స్ ఇవ్వాలని ఆదేశించారు. గిరి వికాసం కింద వచ్చిన 133 మొత్తం దరఖాస్తులలో మంజూరైన మిగిలిన మిగిలిన 64 కనెక్షన్లను వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. కోస్గి జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతు కోస్గి మండలం హనుమాన్ పల్లి గ్రామంలోని పొలాలలో విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నాయనీ, రైతులకు చేతికి అందే విధంగా ఉన్నాయని రైతులకు కరెంట్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ వారిని కోరారు. మిషన్ భగీరథ గ్రిడ్ కు సంబంధించి కృష్ణ మండలం లోని ఐనాపూర్, సుంకర,లింగపల్లి, కుసుమూర్తి, గురజాల,తంగిడి అలాగే మంగనూరు మండలం కోల్పూర్, మదిపల్లి, గాజుల దొడ్డి గ్రామాలలో నీటి సమస్యను వెంటనే తీర్చడానికి సంబంధించిన ట్యాంకులను పూర్తి చేయాలని, కొత్తగా అదనపు మోటార్లను ఈనెలాఖరు లోపల బిగించి అన్ని గ్రామాలకు నీటి సరఫరా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కోస్గి జెడ్పిటిసి ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శైలజ, డిప్యూటీ సీఈవో జ్యోతి మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. 6 వ స్థాయి సంఘం(సాంఘిక సంక్షేమం) సమావేశం ను దామరగిద్ద జడ్పిటిసి లావణ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమం పైన, గిరిజన సంక్షేమంపైన ,షెడ్యూల్ కులాల మైనారిటీ సమస్యల సంక్షేమం పై చర్చించడం చర్చించారు.

విద్యార్థుల పైన అనునిత్యం పరిశీలన ఉండాలి
నవ తెలంగాణ ఊట్కూర్
విద్యార్థుల పైన అనునిత్యం పరిశీలన ఉండాలని నిల్ గుర్తి గ్రామ ఎంపీ యుపిఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని నిల్ గుర్తి గ్రామ ఎంపీయు ఎస్ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం(పిటిఎం) లో విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మనకు విలువైన ఆస్తి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వలనేది మనందరి ఉమ్మడి లక్ష్యం. వారిని సమాజంలో మంచి విద్యార్థిగా చదువులో, నడవడికలో అన్నిట్లో ఉత్తములు చేసినప్పుడే మన ఇల్లు, పాఠశాల తో పాటు గ్రామం, దేశం అభివృధి చెందుతుందన్నారు మనం అందరం సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని అమలు పర్చవల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా బాలికలు చదువుకుంటే ఆ ఇల్లే మారిపోతుంది అంటారు అలాంటి బాలికలను బాల్య వివాహాలు జరగకుండా వారికి ఉన్నత చదువులు అందేలా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు." బేటి బచావో - బెటి పడవో" అనే కార్యక్రమాలు అమ్మాయిల విద్యా అభివృధి కోసం తీసుకొచ్చినవే అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బృందం పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకట్,శ్రీనివాస్, ఆంజనేయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాధనం వృధా చేస్తున్న అధికారులు
నవ తెలంగాణ నారాయణపేట టౌన్
నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో మిషన్ భగీరథ నీరు ఇదివరకు కొన్ని వార్డులలో రావడం లేదని ప్రజలు వాపోవుచున్నారు. కొన్ని వార్డులలో మిషన్ భగీరథ పైప్లైన్ కూడా లేని వార్డులు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో పట్టణంలోని బాహార్ పేట వీధిలో ఆగ మేఘాలుగా మిషన్ భగీరథ పైపులు వేశారు. ఇళ్లకు పైప్ కలెక్షన్ ఇచ్చారు, కానీ ఆ పైపుల ద్వారా నీరు వస్తుందా రాదా అని సంబంధిత అధికారులు పర్యవేక్షించకుండానే సిసి రోడ్డును వేశారు. మిషన్ భగీరథ పైప్ లైన్ వేసిన తర్వాత నీరు సప్లై అవుతుందా లేదా అని సంబంధిత అధికారులు చూడనూ లేదు. మిషన్ భగీరథ పైపులు ఎక్కడ లీక్ అవుతున్న పట్టించుకోవడం లేదు. బాహార్ పేటలో మిషన్ భగీరథ పైప్లైన్ లో నీరు రావడంలేదని కొందరు అధికారుల దృష్టికి తీసుకురాగా శనివారం రోడ్డును తవ్వడం ప్రారంభించారు. ఈ విధంగా కొత్తగా వేసిన సిసి రోడ్డును తవ్వడం వలన గుంతలు ఏర్పడుతున్నాయి. గతంలో కూడా తవ్వి అలాగనే వదిలివేశారు. కొత్తగా వేసిన రోడ్డు గుంతల మాయంగా ఏర్పడుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు మిషన్ భగీరథ పైప్ లైన్లు తవ్విన తర్వాత పూడ్చివేసి సిమెంట్ వేయగలరని వార్డు ప్రజలు కోరుచున్నారు. ఈ విధంగా ప్రజాధనం వృధా అవుతున్నదని ప్రజలు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని ప్రజలు కోరుచున్నారు.

పాఠశాలలో విద్యార్థులకు జారుడు బండ ప్రధానం
నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలం బోయిన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం జిల్లా జలసాధన సమితి కన్వీనర్ మృదు స్వభావి, జిల్లా కోసం ఎన్నోసార్లు ధర్నాలు నిర్వహించి జిల్లాను సాధించిన వ్యక్తి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, లిటిల్ స్టార్స్ హై స్కూల్ చైర్మన్, జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, శ్రీ లోకాయపల్లి లక్ష్మమ్మ సంస్థాన ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, పట్టణంలోని శాతవాహన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉండి భౌతికంగా మనకు దూరమైన కీ.శే.డా.వగ్గు మనోహర్ గౌడ్ 66వ జయంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం కోసం పాఠశాల విద్యార్థులకు తనయుడు వగ్గు కిరీటి గౌడ్ జారుడు బండను బహుకరించారు.

మున్సిపల్ సిబ్బందికి వార్డు ప్రజలు సహకరించాలి
నవ తెలంగాణ నారాయణపేట టౌన్
వార్డులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శనివారం నారాయణపేట మున్సిపాలిటీ సిబ్బంది స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ప్రోగ్రాం మున్సిపాలిటీ పరిధిలోని 1,2,3 వార్డులలో నిర్వహించారు. అదనపు కలెక్టర్ ఆవార్డులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వార్డులలో రోడ్లపై చెత్త వేయరాదని గృహ యజమానులకు సూచించారు. మురికి నీరు తొలగించుట, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిబ్బంది పాల్గొన్నారు.

టిఎఫ్ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ.
వెల్దండ : మండల టిఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ , డైరీ నీ శనివారం స్థానిక ఎంఆర్సి కార్యాలయంలో ఎంఈఓ శంకర్ నాయక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులతో కలిసి డైరీ క్యాలెండరు ప్రదర్శించారు. దళ సమస్యల పట్ల ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సంఘ సభ్యులకు సూచించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా..
ఊరుకొండ : జకినాలపల్లి గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని.. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నా మని జికినాలపల్లి సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. శనివారం ఊరుకొండ మండలం జగనాలపల్లి గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ కార్యదర్శి పద్మ, గ్రామ వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు గ్రామ పెద్దల సమస్యలు నిర్వహించిన గ్రామసభ కార్యక్రమం లో పలు సమస్యలపై చర్చించారు. గ్రామస్తులు అధికారుల దృష్టికి, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపై సర్పంచ్ అనిల్ రెడ్డి స్పందిస్తూ.. గ్రామాభివృద్ధి కోసం కృషి చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తాం
నవతెలంగాణ - మహమ్మదాబాద్
రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి అన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను. శనివారం మండల కేంద్రంలోని పిఆర్టియు సంఘం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత ప్రభుత్వ పాలనలో ఉపాధ్యాయులు ఎంతో సమస్యలు ఎదుర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,తాసిల్దార్ యేసయ్య, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంఈఓ వెంకటయ్య, పిఆర్టియు మండల అధ్యక్షుడు విజయానంద రెడ్డి, అసోసియేంట్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్, ప్రధానోపాధ్యాయుడు రాజు నాయక్, పిఆర్టియు జిల్లా బాధ్యులు భీమ్ రెడ్డి, ఓం ప్రకాష్, పాండురంగారెడ్డి, ప్రకాష్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎమ్ నారాయణ, రామ్ లాల్, రామచందర్ పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడులు
మరికల్ : మండల కేంద్రంలోని మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జిన్నారం గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతుండగ డబ్బులు పందెం ఆడుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. 13 మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 29,760/- రూపాయలు, 13 సెల్ ఫోన్లు, 08 బైక్ లను,పేక ముక్కలను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... డబ్బులు పందెం పెట్టుకొని పేకాట ఆడుతున్న 13 మంది వ్యక్తులపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

కాంగ్రెస్ సమావేశాన్ని జయప్రదం చేయండి
క్రిష్ణా : మక్తల్ నియోజకవర్గంలో శనివారం జరగబోయే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె సురేష్, మరియు మండల ప్రచార కార్యదర్శి శివకుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తలు పనిచేయాలని అదే ఉద్దేశంతో శనివారం ఉదయం 10 గంటలకు ద్వారక ఫంక్షన్ హాల్ లో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతనా జరగబోయే కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నూతనంగా నిర్మిస్తున్న రూర్బన్ నిర్మాణపు పనులను త్వరగా పూర్తి చేయాలి
పెద్దకొత్తపల్లి : వెన్నచర్ల గ్రామం లో రూర్బన్ పనుల కింద మంజూరై ప్రారంభానికి సిద్ధం గా ఉన్న భవనాలను సూర్య ప్రతాప్ గౌడ్ పరిశీలించారు. పూర్తికాని పనులను త్వరిత చేయాలని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సూచించారు. శనివారం మండలం మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామం లో రబ్బాన్ మిషన్ స్కీమ్ లో నిర్మించిన గ్రంధాలయం, మీసేవ కేంద్రం, బస్సు సెల్టర్, ఆరోగ్య కేంద్రం, వెటర్నరీ హాస్పిటల్ భవనాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ డి. రాధ, బాలస్వామి , ఎంపీటీసీ రవి కుమార్ గారు, మాజీ ఉప సర్పంచ్ పర్వతాలు ,నాయకులు యువకులు,గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

తహసీల్దార్ కి వినతిపత్రం
ఉప్పునుంతల : అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఈ నెల 22 న సెలవు కోరుతూ..సుమారు 500 సంవత్సరాల నుండి భారత ప్రజలు ఎదురుచూస్తున్న అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఈనెల 22వ తేది సోమవారం రోజు ప్రతి ఇంటిలో మరియు అన్ని గ్రామాలలో పండుగ వాతావరణంతో సంబరాలు జరుపుకుంటున్న శుభ తరుణంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తపస్ ఉప్పునుంతల మండల శాఖ తరపున ఉప్పునుంతల మండల తహసిల్దార్ కి ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు కోరుతూ వినతి పత్రం అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొంగర శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి జగదీశ్వర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, రాజేష్ నాయకులు మల్లారెడ్డి, సురేందర్ గౌడ్, అనురాధ, కల్పన శ్రీలత, అనిత తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ జగిలాలను పరిశీలన
నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఉన్న పోలీస్ జాగలాలు రూప, విక్కిలను ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం పరిశీలించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాగ్ హండ్లర్స్ కానిస్టేబుల్స్ రాజేశ్వర్ రెడ్డి, పరమేష్ లు, రూప అనే జగిలము బాంబులు, మందుపాతరల పట్టుకోవడం జరుగుతుందని, విక్కి జాగిలము మత్తు పదార్థాలు నార్కోటిక్ డ్రగ్స్ మొదలగుని పట్టుకోవడం జరుగుతుందని తెలిపారు. వీటి సర్వీసు 10 సంవత్సారాలు ఉంటుందని ఎస్పీ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శేఖర్ బాబు, ఆర్ఎస్ఐ శివ శంకర్, డాగ్ హండ్లర్స్ కానిస్టేబుల్స్ రాజేశ్వర్ రెడ్డి, పరమేష్, పోలీసు జాగిలాలు రూప, విక్కి లు ఉన్నాయి.

కాంగ్రెస్ దిమ్మె స్తంభం నిర్మాణానికి ఏర్పాటు
నవ తెలంగాణ- క్రిష్ణా
మండల పరిధిలోని అలంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిమ్మె స్తంభం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించి ప్రారంభించారు, శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ సొంత నిధులతో దిమ్మె, స్తంభం నిర్మిస్తున్నట్లు తెలిపారు, ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుతంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటిలను అమలు చేసి అందరిని ఆదుకుంటుందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మళ్లీ విజయం సాధించడానికి పార్టీ కార్యకర్తలందరము సైనికుల్లాగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుగూరురెడ్డి గౌడ, పార్టీ నాయకులు కావలి శంకరప్ప, కే మారెప్ప, కోరి చంద్రప్ప, బిళరం సాకిరప్ప, బిలరం గౌరప్ప, ఖతల్ హుస్సేన్, మారెప్ప, బీమప్ప, సురేష్, రవి, అంజప్ప తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.